18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 8 జనవరి 2025 | పేజీలు 11

# ధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నా

- ప్రజలందరికీ న్యాయం చేయడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత
- పార్టీ కోసం సేవ చేసిన వారికి నామినేటెడ్ పదవులతో న్యాయం చేస్తా
- ప్రజలకు సుపరిపాలన అందించడం కోసమే "జన నాయకుడు" పోర్టల్
- మరో పార్టీ సింబల్ తెలియని నియోజకవర్గం కుప్పం
- మారుమూల ప్రాంతమైన కుప్పాన్ని దేశానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
- 2వ రోజు కుప్పం పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**కుప్పం, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్లలో ధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నానని, ఓట్లేసి గెలిపించిన ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలందరికీ సుపరిపాలన మిగతా 8లో





8 లో

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## పెద్దపంజాణిలో ఆ ఇద్దరు ఎంఈఓలే..

# డీఈఓలు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలంలో ఎంఈఓ-1, ఎంఈఓ-2గా పని చేస్తున్న వారు డీఈఓలుగా ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పెద్దపంజాణి మండల విద్యాశాఖలో చాలా సమస్యలు ఉన్న వాటిని పక్కన పెట్టి కొంతమంది ఉపాధ్యాయుల మాటలు విని మాట వినని ఉపాధ్యాయులే లక్ష్యంగా పెద్ద పంజాణి మండలంలోని ఇద్దరు మండలవిద్యాశాఖ అధికారులు తమ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పెద్ద పంజాణి మండలంలోని చలమంగలం, ఆకులవారిపల్లి, భద్రాచలం,పెద్ద కాప్పల్లె పాఠశాలల్లో నాడు నేడు పనులు గత, ప్రస్తుతం స్కూల్ మైంటెనెన్స్ ఫండ్ పూర్తిగా దుర్వినియోగం కావడం జరిగింది. ఎటువంటి విచారణ చర్యలు తీసుకోకపోవడం, సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా వేరే పాఠశాలల నుంచి పాఠశాల అభివృద్ధి నిధులను అదే పాఠశాలలకు మళ్ళీ ఇప్పించడం వంటి అసంబద్ధ నిర్ణయాలు ఎంఈఓలు తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఏకోపాధ్యయ, ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు ఎంఈఓ-1 పూర్తిగా విఫలమయ్యారని ఏకోపాధ్యాయ పాఠశాల మిగతా 2లో

## రాష్ట్ర మంత్రి వర్గంలోకి ఎమ్మెల్యే బొజ్జల

4 లో



## ముఖ్యమంత్రి ఆశయం మేరకు ఫ్లెమింగో ఫెస్టివల్ రాష్ట్ర పండుగలా నిర్వహించాలి

### కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే విజయశ్రీ



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గంలో 18, 19, 20 తేదీ మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ముఖ్యమంత్రి ఆశయం మేరకు రాష్ట్ర పండుగల నిర్వహించాలని తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఇరువురు దొరవారిసత్రం మండలపరిధిలోని నేల పట్టు పక్షుల కేంద్రాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయం మేరకు ఫ్లెమింగో ఫెస్టివల్ రాష్ట్ర పండుగల నిర్వహించాలన్న ఆయన ఆశయాన్ని నెరవేర్చడానికి, అధికారులు అందరూ సమష్టిగా పనిచేసే అంగరంగ వైభవంగా ఫెస్టివల్ మూడురోజుల పాటు నిర్వహించాలని, దానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు చేయాలని వెల్లడించారు. పక్షుల కేంద్రంలో మ్యూజియం, చెట్లపై విడిది చేసి పొదిగి ఉన్న సంతానోత్పత్తి పక్షుల వివరాలను తెలుసుకున్నారు. అదేవిధంగా పక్షుల కేంద్రంతో పాటు, సందర్శనార్థం విచ్చేసే పర్యాటకులకు అసౌకర్యాలు కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మహిళలకు ప్రత్యేకించి మరుగుదొడ్లు, పసిపిల్లలకు అవసరమైన పాలసదుపాయం, విశ్రాంతి కొరకు టూరిజంశాఖ వారు ఉన్న కాటేజీలను మరమ్మతులు చేసి సంసిద్ధం చేయాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో, సఖ్యత కలిగి ఫ్లెమింగో ఫెస్టివల్ విజయవంతానికి కృషి చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైల్డ్ లైఫ్ డిఎఫ్ఓ, టూరిజం శాఖ ఆర్‌డి ఈ డి రమణ కుమార్, డిడిటిఓ జనార్ధన్ రెడ్డి, డిఎంఓ శ్రీనివాసులు ఈఈ సుబ్రహ్మణ్యం, తుహసీల్దార్ శైల కుమారి డీఎస్పీ చెంచు బాబు, సీఐ సంగమేశ్వర రావు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాస్ నాయుడు వైస్ ఎంపీపీ గోపాల్ రెడ్డి,ఆర్డబ్ల్యూఎస్ డిఇ చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి ముప్పాల శ్రీహరి రెడ్డి, ఇట్లగుంట రత్నయ్య, మాజీ ఎంపీటీసీలు ఉదయ్ కుమార్ కిషోర్, సర్పంచి రామయ్య ఏకొల్లు మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, రాజేంద్రప్రసాద్, కిషోర్ నాయుడు, రవీంద్ర నాయుడు, పలు శాఖ జిల్లా అధికారులు నియోజకవర్గ అధికారులు మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.



# పెద్దపంజాణిలో ఆ ఇద్దరు ఎంఈఓలే.. డీఈఓలు

(మొదటిపేజీ తరువాయి)

ఉపాధ్యాయుడు తమ వ్యక్తిగత సెలవు వినియోగించుకోవాలనుకుంటే అదే ఉపాధ్యాయుడు వేరే పాఠశాల ఉపాధ్యాయుడి కాళ్ళ వేళ్ళ పడి బతిమలాడి డిప్యూటేషన్ వేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ విషయమై ఎంఈఓ-1ను అడిగితే ఎంఈఓ-2ను అడగండి అని లేకుంటే మీరే ఎక్కడినుంచి అయినా ఉపాధ్యాయులను డిపుటేషన్ తెచ్చుకోండని నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నారని ఏకోపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. ఎంఈఓ-2ను వ్యక్తిగత సెలవుల అడగాల్సిన అవసరం లేకపోయినా అతనిని అడగకపోతే అలాంటి ఉపాధ్యాయుల పట్ల కక్ష్యపూరితంగా వ్యవహరించడం జరుగుతోందని వాపోతున్నారు. పాఠశాలల తనిఖీ పేరుతో పాఠశాలలకు వెళ్లి కేవలం ఎంఈఓలు అధికారాలు మాత్రం సదరు పాఠశాలల ఉపాధ్యాయులకు తెలియచేసి, తమ అధికారాలను చూపించి భయభ్రాంతులకు గురి చేయడం తప్ప తనిఖీ నిబంధనల ప్రకారం పాఠశాలలను సక్రమంగా తనిఖీ చేయడం లేదనే ఆరోపణలు కూడా ఉపాధ్యాయుల నుంచి భారీగా వినబడుతున్నాయి. ప్రాథమిక విద్యలో నాణ్యతను పెంచడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక విద్యా విషయక కార్యక్రమాలను ప్రవేశ పెట్టడం జరిగింది. వాటి మీద ఇద్దరు ఎంఈఓలకు సమగ్ర అవగాహన లేకపోగా ఉపాధ్యాయులకు ఎటువంటి తర్ఫీదు ఇవ్వకుండా కేవలం ఎంఈఓలకు తెలిసిన విషయాలను బలవంతంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులపై రుద్దడం పెద్దపంజాణి మండలంలో జరుగుతోందనే బలమైన వాదన వినిపిస్తోంది.దీని వలన విద్యార్థులపై ఒత్తిడిని పరోక్షంగా ఉపాధ్యాయులు చూపించడం జరుగుతోంది. ఒక నెలలో విద్యార్థులకు అన్ని విద్యా సామర్థ్యాలు రావాలి లేకుంటే ఉపాధ్యాయులను షోకాజ్ నోటీసులకు సిఫారసు చేస్తానని హుకుం జారి చేయడం, ఏ విద్యా వ్యవస్థలోనూ ఒక నెలలో అన్ని సామర్థ్యాలు నేర్పించలేరు అనే వాస్తవిక విషయాలను కూడా బేరీజు వేసుకోలేని స్థితిలో ఎంఈఓ లు ఉండడం ఎంఈఓల అనాలోచిత నిర్ణయాలకు అద్దం పడుతున్నట్టు ఉందని మండల ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఎంఈఓ-2 పాఠశాలల రోజువారీ సందర్శనలు చేస్తున్నా అక్షరాస్యత పెంచాలి అనే ముఖ్య లక్ష్యాన్ని పక్కన పెట్టి కేవలం ఉపాధ్యాయులు తమకు భయపడాలి అనే ధోరణితో ఎంఈఓ వ్యవహరిస్తున్నారని కూడా బాహాటంగా ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. ఎంఈఓల హాజరు ఉదయం 8గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కూడా నమోదు చేసుకుంటున్నారని, వీరి పాఠశాలల సందర్శన ప్రతిరోజూ ఉదయం 10:30ల నుండి మధ్యాహ్నం 3గంటల వరకే ఉంటుందని కానీ పెద్దపంజాణి ఎంఈవోలు రాత్రి వేళలో కూడా హాజరు నమోదు, వారి సొంత ఇంటి నుంచి ముఖ ఆధారిత హాజరు నమోదు చేసుకుంటారని చేసుకుంటున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.పాఠశాలలో విద్యార్థులను చేర్చుకునే ప్రత్యేక కార్యక్రమాలను (బడికి పోదాం, విద్యా ప్రవేశం) విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రభుత్వం వారు కార్యాచరణ రూపొందించిన వాటి గురించిన తర్ఫీదు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఇవ్వకుండా ఎంఈఓలో ఇస్తా రాజ్యాంగా కార్యక్రమాల యొక్క అసలు లక్ష్యాలను నిరవేరకుండ చేశారని దీనివల్ల పాఠశాలల్లో విద్యార్థుల చేర్పులు కూడా నామ మాత్రంగానే జరిగాయని మండల ఉపాధ్యాయుల ఆరోపణ. పాఠశాలలో నిరంతరం జరిగే యుడైస్ ప్లస్, సాలసిద్ధి, దీక్షలు సంబంధ పడిన ఉపాధ్యాయ శిక్షణలకు సంబంధించిన పూర్తి విషయాలను ఇప్పటి వరకు ప్రధానోపాధ్యాయులు గాని ఉపాధ్యాయులకుగాని సదరు పెద్దపంజాణి ఎంఈఓ-1 ఎంఈఓ-2లు తెలియచేయలేదని, వీటి పేరుతో గూగుల్ మీట్ పెట్టిన కేవలం మీరు చేయండి అని వత్తిడి చేయడం తప్ప ఎలా చేయాలనే అంశంపై ఇప్పటివరకు ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇవ్వలేదననే విషయాన్ని కూడా ఉపాధ్యాయులు బాహాటంగా చెబుతున్నారు. ఉపాధ్యాయులను తమ అధికారాలను చెప్పుకోవడానికే గూగుల్ మీట్ ఏర్పాటు చేసుకుంటున్నారని,గూగుల్ మీట్‌లో ఉపాధ్యాయులు అందరు వీడియోలు ఆన్ చేయాలని హుకుమ్ జారీ చేయడం కూడా ఉపాధ్యాయులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ఉపాధ్యాయుల వాదన. వీడియో ఆన్ చేసుకోవడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులకు ఈ చర్య చాలా అవమానకరంగా ఉంటుందంటున్నారు. తమ కార్యాలయంలో పనిచేసే సిఆర్ఎంటి లను చులకన చేసి మాట్లాడటం పరోక్షంగా వర్గబేధం చూపించడం, ఈ విషయాలన్ని కిందిస్థాయి ఉద్యోగులు చెప్పుకుంటే ఇబ్బందులకుగురిచేస్తారని సిఆర్ఎంటిలు వాపోతున్నారు. ఉపాధ్యాయుల జీతాల సంగతికి వస్తే వారు చేసిందే చట్టం వారు పెట్టిందే జీతం అన్నట్లు తయారైందననే వాదన కూడా మండలంలో బలంగా ఉంది. ఆర్జిత సెలవులను నగదుగా మార్చుకోవడానికి ఉపాధ్యాయులు కార్యాలయం చుట్టూ కాళ్ళరిగేలా తిరగాల్సిన పరిస్థితి నెలకొంటుందని, ఉపాధ్యాయుల సేవా కార్యక్రమాల పేరుతో కొంత మంది ఉపాధ్యాయులను కార్యాలయంలో ఏర్పాటు చేసుకొని వారి చేత ఆర్జిత సెలవుల కోసం దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయిలనుంచి నగదు కూడా వసూలు చేసుకుంటారని విమర్శలు కూడా ఉన్నాయి. మండలంలో సమస్యాత్మకంగా ఉన్న కొన్ని పాఠశాలలను పూర్తిగా విస్మరించడంతో ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోవడానికి ఎంఈఓలు పరోక్షంగా కారకలవుతున్నారని కూడా చెబుతున్నారు. పెద్దపంజాణి మండలం జంగాలపల్లి పాఠశాలలో ఏకోపాధ్యాయుడు ఉండగా అక్కడ గ్రామస్తులతో ఉపాధ్యాయుడు సఖ్యత లేని విషయాన్ని మండల అధికారుల స్థాయిలో ఎంఈఓలు సమస్య లేకుండా చేయాలి, లేదా తమపై ఉన్నతాధికారులకు తెలియచేసి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపి ఉపాధ్యాయులను నియమించాలి. సమస్యను జటిలం చేసి జంగలపల్లి పాఠశాలకు కొన్ని రోజులకు ఒకరిని మరికొన్ని రోజులకు ఒకరిని ఉపాధ్యాయులను పంపడం వల్ల జంగాల పల్లె పాఠశాల విద్యార్థులు విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. పెద్దపంజాణి మండలం ఎంఈవోలు తమ అధికారాలతో మౌఖిక ఆదేశాలను జారీ చేయడం తద్వారా ఉపాధ్యాయులు ఆదేశాలను పాటించడం తర్వాత ఆ ఉపాధ్యాయులను ఎటువంటి ఉత్తర్వులు లేకుండా చేశారని మీపైన పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని బ్లాక్ మెయిలింగ్ చేస్తూ ఉపాధ్యాయులను ఇబ్బందులు గురి చేస్తున్నానే విమర్శలు కూడా ఎంఈఓలపై ఉన్నాయి. పెద్దపంజాణి మండలం మండల విద్యాశాఖ అధికారులు తమకు ఉన్నటువంటి అధికారాలను అడ్డుపెట్టుకొని సామాన్య ఉపాధ్యాయులే లక్ష్యంగా ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,తమకు అనుకూలమైన ఉపాధ్యాయులను ఎలాంటి ఆంక్షలు లేకుండా స్వేచ్ఛగా వదిలిపెట్టడం, కొంతమంది ఉపాధ్యాయులు లక్ష్యంగా ఆరోపణలు చేస్తూ వారి విధులను సక్రమంగా నిర్వర్తించకుండా మండల విద్యాశాఖ అధికారులు అడ్డుపడుతున్నారనే తీవ్ర విమర్శలు ఉన్నాయి. పెద్దపంజాణిలో విధులు నిర్వహిస్తున్న అనూష అనే ఉపాధ్యాయురాలని వర్క్ అడ్జస్ట్మెంట్ ద్వారా గతంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అమ్మరాజుపల్లికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అయితే అందుకు విరుద్ధంగా ఆ ఉపాధ్యాయుని జంగాలపల్లి ప్రాథమిక పాఠశాలకు బదిలీ చేయడం జరిగింది. జంగాలపల్లి లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని మండలం మొత్తం కొన్ని కొన్ని రోజులు అన్ని పాఠశాలలకు నిబంధనలు విరుద్ధంగా తిప్పుతూ కాలయాపన చేస్తున్నారు. అమ్మరాజుపల్లిలో పనిచేయాల్సిన ఉపాధ్యాయుని జంగాలపల్లిలో పనిచేస్తుండగా మరల వర్క్ అడ్జస్ట్మెంట్ కింద మండలంలోని గౌరీ నగర్ పాఠశాలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు ఇచ్చారు. ఆ ఉత్తర్వులను కూడా అధిగమించి సదరు ఉపాధ్యాయుని అక్కడ పంపకుండా జంగాలపల్లిలో ఉండే విధంగా ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఈ గౌరీనగర్ పాఠశాలకు పక్క పాఠశాల నుంచి వేరొక ఉపాధ్యాయుని మండల విద్యాశాఖ అధికారులు నియమించారు. ఇవే కాకుండా కొంతమంది ఉపాధ్యాయులే లక్ష్యంగా చేసుకొని అకారణంగా వారి యొక్క జీతభత్యాలను చెల్లించకుండా తీవ్ర మనస్థాపాలకు,ఇబ్బందులకు ఎంఈఓలు గురి చేస్తున్నారని ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. గతంలో మనబడి నాడు నేడు కార్యక్రమం ద్వారా కొంతమంది ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకొని వారిని బ్లాక్ మెయిలింగ్ చేస్తూ వారిని విధులు నిర్వహించుకోనికుండా తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నారు. మండలంలో వీరు చేయాల్సిన బాధ్యతలన్ని పక్కకు నెట్టి కొంతమంది ఉపాధ్యాయులే లక్ష్యంగా పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారులుగా తమ అధికారాలను వినియోగించుకుంటున్నారు. జిల్లా స్థాయి అధికారులు మరియు కలెక్టర్ గారి ఆదేశాలు అని పేర్కొంటూ వీరి యొక్క సొంత ఆలోచనలను ఉపాధ్యాయులు వ్యవస్థ పైన రుద్ది ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వీరి యొక్క విధానాలు కొనసాగుతున్నాయి. తమ పరిధిలో ఉన్న ఉపాధ్యాయులు లేదా పాఠశాలలో యొక్క సమస్యలను గుర్తించి వాటిని రూపుమాపే విధంగా చేయాల్సిన మండల విద్యాశాఖ అధికారులు వారే స్వయంగా సమస్యలను సృష్టించి ఆ సంబంధిత ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారు.దీంతో మండలంలో విద్యాభివృద్ధి చాలావరకు కుంటుపడింది. ఇలాంటి చౌకబారు చర్యల వలన చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు పనిచేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు తద్వారా పాఠశాలలో మూతపడే స్థాయికి చేరుకున్నాయి. ఇకనైనా జిల్లా విద్యాధికారులు పెద్దపంజాణి మండలంలో జరుగుతున్న విద్యాభివృద్ధి గురించి తనిఖీ చేసి విద్యార్థుల భవిష్యత్తుకు మంచి బాటలు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సంఘాల్లో లావాదేవీలు సక్రమంగా నిర్వహించుకోవాలి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** పొదుపు గ్రూపుల్లో లావాదేవీల నిర్వహణ సక్రమంగా ఉంటే సభ్యులు ఆర్థికంగా వృద్ధి చెందే అవకాశం ఉటంఉందని ఏరియా కో-ఆర్డినేటర్ మురళి తెలిపారు. మండళవారం మద్యాహ్నం మండల పరిధిఓలని వల్లిపేడు గ్రామంలో నిర్వహించిన పొదుపు సంఘల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాలకు ఇకపై అన్ని డిజిటల్ విధానంలో ఉంటాయని తెలిపారు. సంఘల నిర్వహణ లావాదేవీలలో గ్రేడింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. తరచూ సమావేశాలు నిర్వహించుకుంటూ రుణాలు సద్వినియోగం చేసుకోవడమే కాకుండా సకాలంలో చెల్లింపులు చేస్తూ ఆదర్శంగా ఉంటే మరిన్ని ప్రోత్సాహకాలు వస్తాయన్నారు. పిఎంఇజిపి, పిఎంఎఫ్ఎంఇ, పిఎంజెజెమవై పథకాల్లో లబ్ధి పొందేందుకు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిసి పరుశు రామ్, అధ్యక్షురాలు మంగమ్మ, విఓఎ శ్రీలత పొదుపు సభ్యులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమం ప్రారంభించిన ఎంపీపీ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం మన్నె ముత్తేరి పంచాయితీలో మస్తాన్ సహాయ సహకారాలతో వృద్దుల సౌకర్యం కోసం నిర్మించిన భవన ప్రారంభోత్సవానికి సూళ్లూరుపేట మండలఅధ్యక్షులు అల్లూరు అనిల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వృద్దుల పడుతున్న భాదలను గమనించి వారికి గూడు, కూడు, గుడ్డ, కొరత లేకుండ చూడాలన్న ఉద్దేశ్యంతో మస్తాన్ అనే వ్యక్తి మీకు నేను ఉన్నాను అంటూ ముందుకు వచ్చి కొంత మంది దాతల సహకారంతో వృద్దుల ఆలన పాలన చూస్తూ ఉండడం వారి అదృష్టంగా భావిస్తున్నాను. తల్లి తండ్రుల తమ బిడ్డలను ప్రయోజకులుగా చేయాలని పస్తులు ఉంటూ వారిని కాపాడిన తల్లి తండ్రులను వారికి వివాహాలు చేసుకున్న తర్వాత తల్లిదండ్రులను వదిలి వేయడం భాదాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చిన్ని రాజా, వేణు, అల్లూరు రమేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** జనవరి 10వ తేది నుండి 19వ తేది వరకు పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాల పురస్కరించుకుని తిరుమలలో చేస్తున్న ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లను టీటీడీ ఈవో జె.శ్యామలరావు జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, అడిషనల్ ఎస్పీ రామకృష్ణలతో కలసి మంగళవారం పరిశీలించారు. వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పార్కింగ్ కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఈఓ అధికారులను ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి రోజు సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిలు, మంత్రులు, టీటీడీ బోర్డు సభ్యులకు రాబ్ భగీచా సర్కిల్ అలైటింగ్ పాయింట్ కేటాయించారు. వీరిని సుపథం నుండి దర్శనాలకు అనుమతిస్తారు. వీరికి రాబ్ భగీచా బస్టాండ్ కిందవైపున పార్కింగ్ ఏర్పాటు చేయగా రామ్ భగీచా బస్టాండ్ వద్ద పికప్ పాయింట్ కేటాయించారు.అదేవిధంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విప్‌లు, కార్పొరేషన్ చైర్మన్లకు ఏటీసీ సర్కిల్ వద్ద అలైటింగ్ పాయింట్ ఏర్పాటు చేయగా ఏటీసీ సర్కిల్‌లోని వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 మెయిన్ గేటు నుండి దర్శనాలకు అనుమతిస్తారు. వీరికి ఎంప్లాయిస్ క్యాంటీన్ వెనుక వైపు పార్కింగ్ ఏర్పాట్లు చేయగా రామ్ భగీచా బస్టాండ్ వద్ద పికప్‌పాయింట్ కేటాయించారు. అఖిల భారత సర్వీసు అధికారులకు, ఇతర సీనియర్ అధికారులకు ఏటీసీ సర్కిల్‌లో అలైటింగ్ పాయింట్ కేటాయించగా వీరిని వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 వద్ద ఉన్న ఎల్-2 గేట్ నుండి దర్శనాలకు అనుమతిస్తారు. వీరికి నందకం, వకుళామాత విశ్రాంతి గృహాల పరిసరాలు, ఫైర్ స్టేషన్ వెనుకవైపు పార్కింగ్ ఏర్పాటు చేయగా పరకామణి భవనం, నందకం వద్ద పికప్ పాయింట్ కేటాయించారు. శ్రీవాణి ట్రస్టు దాతలకు ఏటీసీ వద్ద అలైటింగ్ పాయింట్ కేటాయించగా ఫుట్‌పాత్ హాల్ నుండి దర్శనాలకు అనుమతిస్తారు. వీరికి వరహాస్వామి గెస్ట్ హౌస్‌కు ఎదురుగా ఉన్న సేవా సదన్ వద్ద పార్కింగ్, పికప్ పాయింట్‌లను కేటాయించారు. ఇతర దాతలకు ఏటీసీ సర్కిల్ వద్ద అలైటింగ్ పాయింట్ కేటాయించగా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని రూ.300 ప్రత్యేక దర్శన టికెట్ల హాల్ నుండి దర్శనాలకు అనుమతిస్తారు. వీరికి ఎన్-6 గేటు వద్ద పార్కింగ్, పికప్ పాయింట్లను కేటాయించారు. అలాగే ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులను ఏటీసీ సర్కిల్ లోని స్టోన్ ఆర్చ్ నుండి, ఎస్ఎస్డీ టోకెన్లు కలిగిన భక్తులను కృష్ణతేజ సర్కిల్ నుండి క్యూలైన్లలలో దర్శనాలకు అనుమతించనున్నారు.



## విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇవ్వాలి : ఎమ్మెల్యే

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జరుగుతున్న సైన్స్ సింపోసియమ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాఠశల ఉపాధ్యాయులు, సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## బాలికల భవిష్యత్‌కు కిసోరి వికాసం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** బాలికల బంగారు భవిష్యత్తుకు కిసోరి వికాసం కార్యక్రమం పునాది వేస్తుందని, ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారత దిశగా వారు వేసే అడుగుకు సమిష్ట కృషితో చేయూతనివ్వాలని ఐసిడిఎస్ సిడిపిఓ కే.ఉమా మహేశ్వరి అన్నారు. మండల కేంద్రమైన వెలుగు కార్యాలయంలో కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లా డుతూ ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి కిశోరి వికాసం మంచి అవకాశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల ఎన్జీవోల సమన్వయంతో కార్యక్రమం పునఃప్రారంభమైందన్నారు. 11-18ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. డిజిటల్ భద్రత, సైబర్‌క్రైమ్, ఆన్లైన్ వేదికలపై జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రొట్టిప్రోలు పి.హెచ్.సి వైద్య అధికారి వికాస్, పెళ్లకూరు ఎంఈఓ శంకరయ్య, ఐసిడీఎస్ సూపెర్వైసర్ సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఎంపి వైరస్‌పై ఆందోళన వద్దు :డాక్టర్ పద్మావతి

### వైద్య సేవలన్ని అందుబాటులో ఉన్నాయి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** కొత్త వైరస్ హెచ్ఎంపిపై మండల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చిట్టమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ పద్మావతి అన్నారు. ప్రస్తుతం వైరస్ ప్రభావం, పరిస్థితిపై మంగళవారం మేజర్‌న్యూస్ ప్రతినిధి ప్రశ్నలు, సందేహాలకు సమాధానమిచ్చిన డాక్టర్ పద్మావతి మరిన్ని విషయాలు వివరించారు. ఇప్పటి వరకూ ఎక్కడా వైరస్ కేసులు నమోదు కాలేదని, ఎప్పటి కప్పుడు వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారన్నారు. తప్పనిసరి పరిస్థితులలో ఎక్కువగా సమూహంలో సంచరించాల్సి వస్తే మాస్కులు ధరించాలని సూచించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శానిటైజర్ రాసుకోవడం, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. షుగర్, బిపి, లివర్, కిడ్నీ సంబంధిత డయాలసిస్ వంటి అనారోగ్య సమస్యలున్న దీర్ఘకాలిక రోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. 5 సంవత్సరాలలోపు పసిపిల్లలు, 60సంవత్సరాల పైబడ్డ వృద్ధులు తప్పని సరిగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విపరీతమైన జ్వరం, విడవని దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులుంటే వెంటనే ఏఎన్ఎం, స్థానిక ఆరోగ్యకేంద్రం మెడికల్ అధికారిని సంప్రదించాలన్నారు. 4, 5రోజులు జ్వరం ఉండి మందులు వాడుతున్నప్పటికీ తగ్గకపోతే వెంటనే పీహెచ్‌సీలకు రావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆరోగ్య కేంద్రంలో రోగులకు పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలతో పాటు, అన్ని రకాల మందులు, మాత్రలు అందుబాటులో ఉన్నాయన్నారు. జీవితకాల సంపాదనలో 60 శాతానికి పైగా వైద్యానికి ఖర్చు చేస్తున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆర్ఎంపీలను ఆశ్రయించకుండా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలను వినియోగించుకోవాలని, అన్ని రకాల వైద్య సేవలు అందిస్తోందని అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## సన్నారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు సన్నారెడ్డి వెంకటరమణ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం సన్నారెడ్డి వెంకట రమణా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారం రాత్రి పది గంటల సమయంలో సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ సునీల్ కుమార్ పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ తానంకి నానాజీతో కలిసి వెళ్లి చిల్లకూరు మండలం రామారెడ్డి పాలెం గ్రామంలోని వెంకటరమణారెడ్డి నివాసానికి చేరుకుని భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వెంకటరమణారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ వెంకటరమణారెడ్డి ఎంతో నిజాయితీగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, అలాంటి నాయకుడు మరణం పార్టీకి తీరని లోటు అని వ్యక్తం చేశారు. వారి ఆత్మకుశాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. వీరితోపాటు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి జిల్లా పార్లమెంట్ కార్యదర్శి పట్టాభిరామిరెడ్డి, గూడూరు నియోజక వర్గ రైతు ప్రధాన కార్యదర్శి కొండా రామచంద్రారెడ్డి, అన్నం మునిశేఖర్‌గౌడ్, పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి, పచ్చవెంకటేశ్వర్లు నాయుడు ఉన్నారు.



## జన నాయకుడు సత్ఫలితాలనిస్తుంది : ఎంపీ దగ్గుమళ్ళ

### ఏపీ సీఎం చంద్రబాబు ఆశయాన్ని నిలబెడుతుంది
### ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా నిలుస్తుంది



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నత ఆశయంతో కుప్పంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన జననాయకుడు కార్యక్రమం సత్ఫలితాలనిస్తుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ప్రజలకు ఉపయోగకారిగా పని చేస్తుందన్నారు. అంతేకాకుండా ప్రజాసమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా నిలుస్తుందని ఎంపీ దగ్గుమళ్ళ తెలియజేశారు. కుప్పాన్ని రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే ముఖ్య లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన నాయకుడనే మరో ప్రయోగాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీన్ని మంగళవారం కుప్పంలోని టీడీపీ కార్యాలయం ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సియం చంద్రబాబు కలిసి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు అనునిత్యం ప్రజా శ్రేయస్సే తన ప్రథమ కర్తవ్యంగా భావించి సేవకుడిగా పని చేస్తున్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలతో కుప్పాన్ని ప్రయోగాలకు కేంద్ర బిందువుగా మార్చి, పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. సాంకేతిక పరిజ్ఞానానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టెక్నాలజీ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను ఆచరణలో చేసి చూపి, ఎందరికో ఆదర్శంగా నిలిచిన గొప్ప పాలనాధ్యక్షుడని ఆయన కొనియాడారు. చంద్రబాబు చూపిన బాటలో నడిచిన యువత ఉన్నత శిఖరాలను అధిరోహించి, తమఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకున్నారని తెలియజేశారు. ఈనేపథ్యంలో జన నాయకుడు కార్యక్రమం కూడా రాష్ట్రానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నడంలో అతిశయోక్తి లేదన్నారు.

## గూడూరు అర్బన్ మండల బీజేపీ అధ్యక్షునిగా దయాకర్.. సత్కరించిన నాయకులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు అర్బన్ మండల బీజేపీ అధ్యక్షునిగా దయాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం బిజెపి కార్యాలయంలో ఎన్నికలఅధికారి రాటకొండ విశ్వనాథం ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బూత్ కమిటీ అధ్యక్షులు దయాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన దయాకర్‌ను బూత్‌కమిటీ అధ్యక్షులు నాయకులు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దయాకర్ మాట్లాడుతూ తనను ఎన్నుకునేందుకు సహకరించిన పార్టీ పెద్దలు నాయకులు బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యావర్గ సభ్యులు పనబాక కోటేశ్వరావు, గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పురుషోతం రెడ్డి, గూడూరు అర్బన్ మండల మాజీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు బిందు రెడ్డి, బీజేవైఎం నాయకులు మనోజ్, రవీంద్ర రాజు, అది నారాయణ, బల్లి ప్రభాకర్ రావు, నరేంద్ర, పి.బాలకృష్ణ గౌడ్, సిహెచ్.వి.నిరంజన్, శ్రీనయ్య గౌడ్, డి.శ్రీనివాసులు, బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖ్ పాల్గొన్నారు.



## జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 213 ఫిర్యాదులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజల వద్దకు పాలనా సందర్భంగా రెవెన్యూ సదస్సులు జరుగుతున్న నేపధ్యంలో గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి మంగళవారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా నేడు 27 గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలకు భుసమస్యలు పరిష్కరించుకోనుటకు అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల, గ్రామస్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రెవిన్యూ సదస్సులలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 16310 అర్జీలు అందాయని అందులో నేడు 213అర్జీలు వచ్చాయని అందులో అసైన్మెంట్ ఆఫ్ హౌస్ సైట్స్ పై-16, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -12, క్యాస్ట్ వెరిఫికేషన్-2, మీ సేవ ద్వారా రెవెన్యూ పై-0, రీ సర్వే పై-8, ల్యాండ్ గ్రాబింగ్‌పై-0, ఫాం 22ఎ పై -2, ఆర్ఓఆర్‌పై-125, ఇనాం పై-0, ఇతర విషయాలకు సంబంధించి 43 వచ్చాయని తెలిపారు. ఈరోజు మరియు ముందుగా వచ్చిన మొత్తం అర్జీలలో 707 అర్జీల సమస్యలను పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యంపై అవగాహన

**గూడూరు, మేజర్‌న్యూస్:** అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్)లో భాగంగా అదాని ఫౌండేషన్ సహకారంతో తమ్మినపట్నం గ్రామ పంచాయితీపారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఉదయం స్థానిక వనరులు, స్వచ్ఛ భారత్ మిషన్ మరియు అదాని ప్రాజెక్టుల సమన్వయంతో గ్రామ శానిటేషన్ మేనేజ్‌మెంట్‌పై ఒకరోజు వర్క్‌షాప్ పోర్ట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ్మినపట్నం పంచాయతీ లో చెత్త సేకరణకు అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాహనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామంలో చెత్త వేసుకునేందుకు బుట్టలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో శానిటేషన్ పై అవగాహన సదస్సులుతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం జరుగుతుందని ఆయన సందర్భంగా తెలిపారు. చిల్లకూరు మండలం ఎంపీడీఓ గోపీ, మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అదాని ఫౌండేషన్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి వేణుగోపాల్, కెఎం.రామ్, వెంకటేష్ భాస్కర్, రాజేష్ రంజన్, తమ్మినపట్నం గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్ సుబ్రమణ్యం గ్రామ పంచాయితీ కార్యదర్శి రమణయ్య వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్రమణ్యం, సిహెచ్ రమేష్ బాబు సిహెచ్ వెంకటేశ్వర్లు, షఫీ గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాష్ట్ర మంత్రి వర్గంలోకి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ మంత్రి వర్గ విస్తరణ త్వరలో జరగనుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి రేసులో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆమేరకు ఖరారుపై అధిష్ఠానం నుంచి స్పష్టత వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో శ్రీకాళహస్తిలో కూటమి నేతల్లో హర్షాతి రేకాలు వ్యక్త మవుతున్నాయి. సంక్రాంతి తర్వాత జరిగే ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ విస్తరణపై ఇప్పుడు చర్చంతా ఎవరు ఉండబో తారనే దానిపై జరగుతోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి తొలి విడత మంత్రి వర్గం విస్తరణలో ఎవరికీ స్థానం దక్కలేదు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మినహా జిల్లా నుంచి ఎవరూ మంత్రి వర్గంలో లేరు. ఇప్పుడు రెండో విడత జరిగే మంత్రి విస్తరణలో స్థానం లభించే అవకాశం ఉంది. ఈ రేసులో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మాజీ మంత్రి స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డితో చంద్రబాబు నాయుడుకు మధ్య విడదీ యరాని అనుబంధం ఉంది. ఆ అనుబంధాన్ని శ్రీకాళహస్తి పర్యట నకు వచ్చిన సందర్భంగా పలు మార్లు స్వయంగా చంద్రబాబు ప్రస్తావించారు. ఆయన వారసునిగా సుధీర్ రెడ్డిని తీసుకురావాలనే సంకల్పంతో తొలిసారి ఓటమి చెందినా రెండో దఫా ఎన్నికల్లో తీవ్ర పోటీ నెలకొన్నా బొజ్జల కుటుంబానికే అభ్యర్థిత్వాన్ని కేటాయించారు. బాబు నమ్మకాన్ని వమ్ము చేయకుండా రికార్డు స్థాయి మెజారిటీతో సుధీర్ రెడ్డి తిరుగులేని విజయం సాధించారు. అంతకుముందు మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విజయ వంతం చేయడంలో సుధీర్ రెడ్డి సఫలీకృతమయ్యారు. అప్పటి వరకు వారి మధ్యనున్న అనుబంధం మరింత బలపడింది. బొజ్జల కుటుంబంపై చంద్రబాబుకు ఉన్న అనుబంధం. లోకేష్ ఆశీస్సులు పుష్కలంగా ఉండడంతోపాటు యువ నేత బొజ్జల సుధీర్ రెడ్డికి అదృష్టం వరించడానికి అవకాశాలుగా చెబుతున్నారు. దానికితోడు ఈ దఫా మంత్రి వర్గంలో యువతకు పెద్దపీఠ వేయాలనే ఆలోచన, ఉన్నత విద్యావంతుడు కావడంతోపాటు వ్యవస్థలపై మంచి పట్టుండడం కూడా సుధీర్ కు కలిసొచ్చే అవకా శంగా చర్చ నడుస్తోంది. ఇందుకు గెలిచిన వెంటనే ముక్కంటి ఆలయ ప్రక్షాలన ద్వారా శ్రీకాళహస్తీశ్వ రాలయ అభివృద్ధికి ప్రణాళికలతోపాటు ఆదాయాన్ని గణీయంగా పెంచడం, పాలనా వ్యవహారాల్లో సమర్ధ తపై కూడా అధిష్ఠానం నిర్వహించిన సర్వేలో గుర్తించ డంతో అవకాశాలపై అనుకూల పవనాలు వీస్తున్నాయి. దీనికితోడు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి జిల్లా కూడా ఉండడం ఉమ్మడి నెల్లూరు జిల్లాల నుంచి సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలు కలిశాయి. దీంతో సామాజికవర్గాల సమీకరణలో కూడా సుధీర్ రెడ్డి బెర్తు ఖరారుపై స్పష్టత వస్తోన్నట్లు చెబుతన్నారు. అధిష్ఠానం మొగ్గు కూడా బొజ్జలపైనే ఉన్నట్లు ఇప్పటికే జోరుగా ప్రచారం సాగుతుండడంతో శ్రీకాళహస్తి కూటమి నేతల్లో హర్షాతీరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## అన్న క్యాంటీన్లు
## పరిశుభ్రంగా ఉంచండి : కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నగరంలోని అన్నా క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉంచి, నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో స్విమ్స్ కూడలి, న్యూ బాలాజి కాలని, ముత్యాలరెడ్డి పల్లి, ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద నాలుగు అన్నా క్యాంటీన్లు నిర్వహిస్తున్న విషయం విదితమే. మంగళవారం మధ్యాహ్నం ఈ అన్నా క్యాంటీన్లను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడి, ప్రజలకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రజలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. నగరపాలక సంస్థ అధికారులు, సచివాల యం సిబ్బంది ప్రతి నిత్యం అన్నా క్యాంటీన్లు పరిశీలించి ప్రజలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని, ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ఆ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కమిషనర్ వెంట డి.ఈ. మహేష్, సచివాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.





## వైసీపీ నేతలు శవరాజకీయాలు మానుకోవాలి
**-జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** గేమ్ చేంజర్ ప్రీ ఈవెంట్ తర్వాత ఇంటికి వెళ్లే రహదారిలో మెగా అభిమానులు రోడ్డు ప్రమాదంలో చనిపోయారని,గత వైసిపి హాయంలో రోడ్ల దుస్థితిని బాగు చేయలేక పోవడమే మెగా అభిమానుల రోడ్డు ప్రమాదానికి కారణమని,ఇకనైనా వైసిపి పేటీఎం డాగ్స్ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇంచార్జ్ కిరణ్ రాయల్ హితవు పలికారు.మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ నాయకులు రాజకీయాలు మానేసి సినిమాల చుట్టూ రాజకీయాలు చేయడం బాధాకరమన్నారు. ఎక్కడో రోడ్డు ప్రమాదం జరిగితే..దానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధ్యులని,ఆయనపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ అజ్ఞానులు చేస్తున్న ప్రచారం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు.శవరాజకాయలు చేసే వీళ్ళు..అసలు వైయస్వి.వేకానంద రెడ్డి హత్య కేసు ఏమైందని,ఆ విషయం మొదట తేల్చాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను డిమాండ్ చేశారు.చనిపోయిన మెగా అభిమానులు మణికంఠ, చరణ్ కుటుంబాలకు మెగా ఫ్యామిలీ అలాగే మెగా అభిమానులు అండగా నిలవడమే కాకుం డా, ఆర్థిక సహాయాన్ని అందించారని తెలిపారు. ఎక్కడో రోడ్డు ప్రమాదం జరిగితే దానిని పవన్ కళ్యాణ్ కు ఆపాదించడం సరికాదని అన్నారు.గత వైసిపి పాలనలో మొదటి ఏడునెల పాలన గురించి,అలాగే ప్రస్తుత కుటుంబ ప్రభుత్వంలో ఏడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు వైసిపి నేతలు రావాలని సవాల్ విసిరారు.

## 9న స్వయం ఉపాధి మేళా
## : కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జనవరి 9వ తేదిన కచ్చపి ఆడిటోరియంలో మెప్మా ఆధ్వర్యంలో స్వయం ఉపాధి మేళా నిర్వ హించనున్నామని నగరపాలక సంస్థ కమి షనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. నగరపాలక సంస్థ మెప్మా పరిధిలో స్వయం ఉపాధిలో భాగంగా ఆన్లైన్ బుకింగ్ ద్వారా సేవలు అందించుటకు స్వ యం ఉపాధి చేయుచున్న, శిక్షణ పొందిన వారిచే స్వయం ఉపాధి మేళా నిర్వహిస్తున్నా మన్నారు. ఇందులో హోం-అప్లయెన్సెస్ అయిన ఏసి, రిఫ్రిజిరేటర్/వాషింగ్ మిషన్ వాటర్ ప్యూరిఫైయర్, గీజర్ రిపేర్ చే యడం, వృత్తి సంబంధిత సేవలు వడ్రంగి, ప్లంబింగ్, విద్యుత్, బ్యూటీషియన్స్ సేవలు పురుషులకు, స్త్రీలకు ఉన్నాయని అన్నారు. శిక్షణ పొందిన వారిని హోం ట్రయాంగిల్ యప్ ద్వారా తిరుపతి మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలో వారి సేవలు వినియోగానికి ఈ నెల 9వ తేదీన ఉదయం 9 గంటలకు కచ్చపి ఆడిటోరియం, తుడా ఆఫీస్ పక్కన ఈ మేళా నిర్వహిస్తున్నమని అన్నారు. పైన తెలిపిన సర్వీసులు ద్వారా శిక్షణ పొందిన వారు ఈ మేళాను సద్వినియోగ పరచుకోవాలని కమిషనర్ తెలిపారు.

# ఎర్రచందనంపై నిఘా పటిష్టం

**-అటవీశాఖతో కలసి**
**మాస్ కూంబింగ్ ఆపరేషన్లు**
**-పీడీ యాక్ట్ ప్రయోగించడానికి**
**వెనుకాడం**
**-టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక చర్యల్లో భాగంగా,టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్,



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు సూచనల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అటవీ శాఖ అధికారులతో ప్రత్యేక సంయుక్త సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పెంచలకోన, సోమశిల, లంకమల అటవీ ప్రాంతాలలో పర్యటించారు. పెంచలకోన, బద్వేలు, సిద్దవటం,రైల్వే కోడూరులలో ఈ సమావేశాలను సోమ, మంగళవారాల్లో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎర్రచందనం స్మగ్లర్లు అక్రమ రవాణాకు ఉపయోగించే ఎంట్రీ, ఎగ్జిట్, లోడింగ్ పాయింట్లు వద్ద నిఘా పటిష్టం చేయాలని సూచించారు. అటవీశాఖ చెక్ పోస్టులలో సిబ్బంది కొరత లేకుండా,తగు మౌలిక సదుపాయాలతో సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. భవిష్యత్తులో టాస్క్ ఫోర్స్ అటవీ శాఖతో కలసి ప్రత్యేక మాస్ కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తామని అన్నారు. పాత నేరస్తుల పై సాంకేతిక వ్యవస్థతో నిఘా ఉంచి, నేరాలకు మళ్లీ పాల్పడితే పీడీ యాక్ట్ ప్రయోగించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ సమావేశాల్లో డీఎస్పీలు జి.బాలిరెడ్డి, వి.శ్రీనివాసులు రెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్, ఇతర టాస్క్ ఫోర్స్,అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో ప్రమాదకరంగా రోడ్లు!

**- గ్యాస్ పైపులైన్ కోసం తవ్వకాలు**
**- అవస్థల్లో ప్రజలు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గ్యాస్ పైపులైన్ కోసం అడ్డగోలుగా తవ్వకాలు చేయడంతో ఏర్పడిన గుంటలో ప్రమాదకరంగా తయారయ్యాయి. పట్టణంలో గ్యాస్ పైపులైన్ కోసం బాగున్న రోడ్లను తవ్వేయడంతో గుంటలమయంగా తయారైంది. తవ్విన గుంటలను కాంట్రాక్టర్లు నామమాత్రంగా పూడ్చి వదిలేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ఇటీవల వర్షాలు ప్రారంభం కావడంతో వర్షపు నీళ్ల ఈ గుంటలో నిండిపో యాయి. ఏ సమయంలో ఏ ప్రమా దం జరుగుతుందో అని ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కాలం వెళ్లదీస్తున్నారు. ఇటీవల నా యుడుపేట పట్టణంలో వాహనంతో ఇటీవల గుంటలో పడిపోయి తృటి లో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న సందర్భాలు ఉన్నాయి. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన రోడ్లను ధ్వంసం చేస్తున్నారంటూ నాయుడుపేట పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని చిన్న చిన్న వీధులను సైతం వదలకుండా రోడ్లను ధ్వంసం చేసి పెద్దఎత్తున గుంటలు తీశారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాకాలం, చిన్న పిల్లలు వీధుల్లో తిరగాలంటే భయపడుతున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించి రోడ్లను ఒక్కసారి చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# హిందూ దేవాలయ నిర్మాణంపై కక్ష్య ఎందుకు?

**- చర్చిలు, మసీదులకు అనుమతులు ఉన్నాయా?**
**- దేశ వ్యాప్తంగా ఉన్న దేవాలయాల పరిస్థితి ఏమిటి?**
**- రెవెన్యూ సదస్సులో అధికారులను నిలదీసిన జన్మస్థల శివాలయ ట్రస్ట్ సభ్యులు**



**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** హిందూ దేవాలయ నిర్మాణం పై కక్ష్య సాధింపు ఎందుకని రామచంద్రాపురం మండలం, అనుపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో అధికారులను జన్మస్థల శివాలయం కమిటీ సభ్యులు నిలదీశారు. రేకలచెను గ్రామంలో వెలసిన ఉన్న జన్మస్థల శివాలయం 200 ఏళ్లుగా నిత్యపూజలు అందుకుంటుంది. ఆలయం శిథిలావస్థకు చేరడంతో పక్కనే నూతన ఆలయాన్ని నిర్మాణం చేపట్టాం. అయితే భూ కబ్జాకు పాల్పడుతున్నారని కొందరు గ్రామస్తులు ఫిర్యాదు చేయడం, ఎమ్మార్వో ఆదేశాలు ఇవ్వడంతో దాతల పై పోలీసులు ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేశారని ట్రస్ట్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే చర్చిలు, మసీదులకు అనుమతులు ఉన్నాయా? అని ప్రశ్నించారు. అనుమతులు ఉంటేనే దేశ వ్యాప్తంగా దేవాలయాలు నిర్మించారా? అంటూ నిలదీశారు. దేవాలయాన్ని నిర్మిస్తున్న తమపై రెవెన్యూ అధికారులు , పోలీసుల సమక్షంలోనే తప్పుడు ఫిర్యాదు చేసిన వారు వ్యక్తిగతంగా దూషించడం, దాడికి ప్రయత్నించడం జరిగిందని, ఎన్ని ఆటంకాలు సృష్టించినా శివాలయం నిర్మాణం పూర్తి చేసి తీరుతామని కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. అడ్డుకోవాలని ప్రయత్నిస్తే హిందూ సంఘాలు ఏకమై ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## కుప్పం పర్యటనలో రెండో రోజు సీఎం చంద్రబాబు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కుప్పం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో తమ అభిమాన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాంతి పురం మండలం తుమ్మిసి చెందిన శివ, సత్య దంపతుల కుమారుడికి జితేంద్రగా నామకరణం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా తమ కుమారుడికి నామకరణం చేసుకోవడంతో ఆ కుటుంబం ఆనందాన్ని వ్యక్తం చేస్తూ... ముఖ్య మంత్రి వర్యులకు ధన్యవాదాలు తెలిపారు. తదుపరి ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి బయలుదేరిటిడిపి కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, అనంతపురం రేంజ్ డిఐజి హిమోషి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, కడపిడి వికాస్ మర్మత్,ట్రైనీ కలెక్టర్ హిమవంశీ, డిఎఫ్ ఓ భరణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## పక్షవాతంతో మంచానికే పరిమితమైన పెన్షనర్ల ఎంపికను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పక్షవాతంతో మంచానికి, కుర్చీకి పరిమితమైన పెన్షనర్ల ఎంపికను మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పక్షవాతంతో ను, ఏదైనా ప్రమాదవశాత్తు, 80 శాతం వికలత్వం ఉన్న వారికి 15000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ముఖ్యంగా మంచానికి, వీల్ చైర్లకు పరిమితమైన వారికి అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో 52 మంది ఉన్నారన్నారు. వీరి పెన్షన్ ను పెంచేందుకు మరోమారు ఒక ఆర్థో పెడిసియన్, ఒక జనరల్ మెడిసినర్, ఒక మెడికల్ ఆఫీసర్ల తో కూడిన బృందంతో తనిఖీ చేస్తున్నామని అన్నారు. వీరి ఎంపిక పూర్తి అయిన తరువాత ప్రభుత్వం 15వేల రూపాయల పెన్షన్ ఇస్తుందని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, వైద్యుల బృందం, సచివాలయ కార్యదర్శులు అన్నారు.

## తిరుపతిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని పలు హెూటల్లో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలు భాగంగా చాలా హెూటల్లో పాచి పోయిన కుళ్ళిపోయిన ఆహార పదార్థాలు నిల్వ ఉండడంతో అధికారులు పలు హెూటల్‌పై కేసులు నమోదు చేశారు. నగరంలో పలు హెూటల్లో ఫుడ్ తనిఖీలు ఈరోజు కూడా కొనసాగుతాయని వారు తెలిపారు.



## 12వ తేదీ వరకు ఎస్సీ కులగణనపై అభ్యంతరాల స్వీకరణ

**- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. జనవరి,07వ తేదీతో గడువు ముగియనుండటంతో మరొక 5 రోజులు అనగా జనవరి 12వ తేదీ వరకు పొడిగిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని ఎస్ఓపి విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జనవరి 12వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 16వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 20వ తేదీన వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని చిత్తూర్న్ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా ఆదేశించారు.

## గంజాయి స్వాధీనం : ఇద్దరు నిందితుల అరెస్ట్

**- ఒక ద్విచక్ర వాహనం రెండు మొబైల్ ఫోన్లు సీజ్**



**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరం పరిసర ప్రాంతాల్లో గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఒకటవ పట్టణ సిఐ జయ రామయ్య తెలిపారు. మంగళవారం నగరంలోని స్థానిక ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంజాయి విక్రయిస్తున్న నిందితులను, వారివద్ద నుంచి స్వాధీనం చేసుకున్న రూ.2,20,000 విలువ గల 06 కేజీల 100 గ్రాముల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం రెండు సెల్ ఫోన్లును పోలీసులు మీడియా ముందు ఉంచారు. ఈ సందర్భంగా ఒకటవ పట్టణ సీఐ మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు పట్టణం పరిసర ప్రాంతాల నందు యువతను గంజాయి కి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, గంజాయి విక్రయాలను నివారించాలని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డిఎస్పీ సాయినాథ్ ఆదేశాల మేరకు చిత్తూరు టౌన్ పరిసర ప్రాంతాల నందు గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అందులో బాగంగా ఒకటవ పట్టణ సీఐ రాబడిన రహస్య సమాచారం మంగళవారం మధ్యాహ్నం సుమారు 12.30 గంటలకు సీఐ చిత్తూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో చిత్తూరు పట్టణం, మిట్టూరు నందు గల పీజేర్ లైన్ వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు సునీల్ కుమార్, వయుసు 29, సం, గౌస్ బాషా, వయుసు 34 సం, వారి వద్ద నుండి 06 కేజీల 100 గ్రాముల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం 02 సెల్ ఫోన్లు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించడం జరుగుతుందన్నారు. ఇందులో మరి కొంతమంది ఉన్నట్లు సమాచారం వారిపైన కూడా నిగా పెట్టడమైనదని , కేసు దర్యాప్తులో మరింత సమాచారం సేకరించావలసి ఉన్నదని, పట్టుబడిన ముద్దాలు ఇప్పటి వరకు నాలుగు, ఐదు సార్లు ఒరిస్సా నుండి గంజాయి దిగుమతి చేసి విక్రయించినట్లు సమాచారం ఉందన్నారు. ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారి పైన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

## ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్ళి భూ సమస్యలకు పరిష్కారం చూపుతుంది : జేసీ



**ఓజిలి, మేజర్‌న్యూస్:** భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జాయింట్ కలెక్టర్ శుభం బాన్సాల్ అన్నారు. ప్రజలు ఏ మంచి నైతే కోరుకుని ఆశీర్వదించారో దానిని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడిఉందని తెలు గుదేశంపార్టీ మండల అధ్యక్షుడు గుజ్జులపూడి విజయ కుమార్ నాయుడు పేర్కొన్నారు. అను క్షణం ప్రజల మంచి కోసం ప్రజల అభివృద్ధికోసం,ప్రజల సంక్షేమం కోసం,ప్రజలరక్షణ కోసం శ్రమి స్తోందని టీడీపీ నాయకుడు మునిరాజా తెలిపారు. సంక్షేమం అభివృద్ధి కార్య క్రమాలను చేపట్టడంతో పాటు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత చేపట్టిందని అందులో భాగంగానే గత ప్రభుత్వం ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకంతోనే రద్దు చేసిందన్నారు. మంగళవారం ఓజిలి మండలం పున్నే పల్లి, నెమలపూడి పంచాయతీ ల్లో తహసిల్దార్ అరవ పద్మా వతి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు డిసెంబర్ 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, గ్రామాలలో ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 6వతేదీ నుండి వచ్చే నెల జనవరి 8వ తేదీ వరకూ 33 రోజులు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, మనం గమనిస్తే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు పీజీ ఆర్ ఎస్ నిర్వహణలో, అలాగే కలెక్టర్ నిర్వహించే పీజిఆర్ఎస్ ఫిర్యాదులు అన్నిటినీ పరిశీలిస్తే సుమారు 70 శాతం రెవెన్యూ సమస్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వాటి పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారు అని, సక్రమంగా నిర్వహించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు పున్నేపల్లి పంచాయతీలో టిడిపి మండల అధ్యక్షుడు విజయ కుమార్ నాయుడు,నెమలపూడి పంచాయతీలో తెలుగుదేశంపార్టీ నాయకుడు మునిరాజ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ భూమి-మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబిం గ్ ప్రొహిబిషన్) యాక్ట్-2024ను ప్రవేశ పెట్టమని తెలిపారు. ఎన్నడూ లేనట్టుగా సృష్టించిన భూ సమ స్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వ హణ తలపెట్టామన్నారు. ప్రజల ప్రభుత్వ ఆస్తుల రక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి,ఆర్.ఐ విజయ కుమార్, విఆర్వో దిలీప్, ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా పాఠశాల ప్రహరీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలం, కోగిలేరు గ్రామ పంచాయతి, బసవరాజు కండ్రిగ ఎంపిపి పాఠశాల ప్రహరి గోడ నిధుల కొరతతో అసంపూర్తిగా ఆగిపోయింది. 2018–19లో తేదేపా ప్రభుత్వ హయాంలో అమరనాథ రెడ్డి మంత్రిగా వున్న సమయంలో బసవరాజుకండ్రిగ ఎంపిపి పాఠశాలకు 100 మీటర్లు ప్రహరీ గోడ మంజూరు చేశారు. అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి మురళి పనులు గుణావతం, ప్లింట్ భీమ్ వరకు పనులు చేశారు తరువాత నిధులకొరత, బిల్స్ పెండింగ్ వలన, ప్రభుత్వం మారడంతో పాఠశాల ప్రహరీగోడ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. ప్రహరీగోడ పనులు అర్ధాంతరంగా ఆగిపోయిన విషయాన్ని ప్రస్తుత పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుందని మాజీ ఎంపీపీ మురళి పేర్కొన్నారు.

## భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి



**కేవిబి పురం, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం రామాపురం పంచాయతీ భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని ఈరోజు జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మార్వో లక్ష్మీనారాయణ కు వినతి పత్రం సిపిఐ నాయకులు ఎం శివకుమార్ ఇవ్వడం జరిగింది.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు , తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహిఒచారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు:** పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిడుగు హరిప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన అంజూరు చక్రధర్



**కేవిబి పురం, మేజర్ న్యూస్:** జనసేనపార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్‌ని జనసేనపార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి నందు ఈరోజు జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## పెళ్లకూరులో రెవెన్యూ సదస్సు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరులో మంగళవారం రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని పెళ్లకూరు గ్రామ సచివాలయంలో స్థానిక తహసీల్దార్ ఎస్.ద్వారకానాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మంగళవారం జరిగిన రెవిన్యూ సదస్సులో 8 అర్జీలు రావడం జరిగిందని తహసీల్దార్ ఎస్.ద్వారకానాద్ రెడ్డి వెల్లడించారు. వచ్చిన భూ సమస్యలను త్వరగతిన పరిష్కారిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంతోషి బాయి, మండల సర్వేయర్ పూజిత, గ్రామ రెవెన్యూ అధికారులు వంశీ కృష్ణా, భూధనం రమేష్, టీడీపీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, టీడీపీ జిల్లా రైతు కార్యదర్శి నూతలపాటి ప్రసాద్ నాయుడు, రాధా నాయుడు కెవి నాయుడు, ప్రసాద్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపస్ సెలక్షన్‌లో ఎంవిఆర్ కళాశాల విద్యార్థులు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలో గల సాయి నగర్ వద్ద ఉన్న ఎం.వి.ఆర్ కళాశాలలో జరిగిన క్యాంపస్ సెలక్షన్ లో టెక్ మహేంద్ర కంపెనీకు 15 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం.వి.ఆర్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి2.5 లక్షల జీతం పొందుతారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఎంతటి విజయానికి కారకులైన అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధా అభినందించారు.

# దొరవారిసత్రంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక




**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన మండలంలోని 22 పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనులపై మంగళవారం దొరవారిసత్రం ఎంపీడీవో కార్యాలయం నందు ఉపాధి హామీ పీడీ శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు ఈ ప్రజా వేదికలో ముందుగా 2023 ఏప్రిల్ నుండి 2024 మార్చి వరకు జరిగిన వివిధ ఉపాధి పనులపై జరిగిన పనితీరును పరిశీలించారు ఈ సందర్భంగా ఈ 12 నెలల్లో జరిగిన పనులకు గాను రాష్ట్ర ప్రభుత్వం 13 కోట్ల 96 లక్షల రూపాయల విధులను విడుదల చేయడం జరిగినది అని తెలిపారు ఈ నిధులతో 22 పంచాయతీలలో జరిగిన ఉపాధి పనులు పై సమీక్ష నిర్వహించరు. ఈ సందర్భంగా పిడి పనులు యొక్క సమీక్షలో పంచాయతీలోని ఫీల్డ్ ఆఫీసర్లపై అసంతృప్తి వ్యక్తం చేసి మండిపడ్డారు, పనులు సక్రమంగా లేవని పనులకు సంబంధించిన రికార్డులు సక్రమంగా లేవని అసలు ఫీల్డ్ ఆఫీసర్ల పనితీరే బాగాలేదని సంబంధిత అధికారులపై మండిపడ్డారు, ప్రభుత్వం అమలు చేసిన నిధులలో జరిగిన అవకతవకాలను గుర్తించి 22 పంచాయతీల ఫీల్డ్ ఆఫీసర్ల కు రికవరీ అమౌంట్ పై 7 లక్షల రూపాయలకు పైగా చెల్లించాలని, తెలిపారు. ఈ 7లక్షల రూపాయలను త్వరగా రికవరీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవర్ధన్, ఏపీడి వరప్రసాద్, డీఈఓ శివయ్య, క్వాలిటీ కంట్రోల్ శీనయ్య, ఏపీవో భాస్కరయ్య, మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసరావు నాయుడు, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**నగరి, మేజర్‌న్యూస్:** ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా, జాతీయ సమితి పిలుపులో భాగంగా స్కీం వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని పిలుపునిచ్చిన సందర్భంగా నగరిలో ఆసాడే సందర్భంగా వైద్యాధికారికి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందామరై ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశాలకు వేతనాలు పెంచాలని ఉద్యోగానికి భద్రత కల్పించాలని ఆశాల సమస్యలన్నింటినీ పరీక్ష పరిష్కరించాలని కోరుతూ లేని పక్షంలో భవిష్యత్తులో ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని అందుకు ఆశా కార్యకర్తలు సంసిద్ధత ఉండాలని పిలుపునిచ్చారు. తాము గత 18



సంవత్సరాలుగా గర్భవతులకు, బాలింతలకు, నవజాత శిశువులకు సేవలు అందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను, ఆరోగ్య సూత్రాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి సర్వేల రూపంలో తీసుకెళ్లి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక భూమిక పోషిస్తున్న ఆశా కార్యకర్తల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు 26 వేల కు పెంచాలని, అధికారులు ఆశాలకు కేటాయించిన పనులనే చేపించాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇచ్చి ప్రతి నెల పెన్షన్ 10 వేలు రూపాయలు ఇవ్వాలని 10 లక్షల ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, సాధారణ సెలవులు ,వేతనముతో కూడిన మేటర్నిటీ సెలవులు ఇవ్వాలని, రికార్డులను ప్రభుత్వం సరఫరా చేయాలని, ఆశాలకు సంబంధం లేని రక్త పరీక్ష ,గల్ల పరీక్ష ,గల్ల సేకరణ పనులు చేయించరాదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు అన్నారు. ఆశాలా సమస్యల పైన రాష్ట్రవ్యాప్తంగా మరోమారు ఉధృతమైన ఉద్యమాన్ని చేపట్టాల్సింది వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందా మరి ,నాయకులు రూప విజయలక్ష్మి రాజేశ్వరి ఇంద్ర పుష్ప రేణుక సుబ్బలక్ష్మి జయప్రద పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా కె.అనిల్ కుమార్ యాదవ్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లను కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బషీరాబాద్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బోను దుర్గ నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హాజరై ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. బీసీల అభివృద్ధికి విద్యాభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలన్నారు. ప్రత్యేకంగా కేంద్ర స్థాయిలో కాలర్ షిప్ లు ఫీజుల రియంబర్స్మెంట్ ఉపాధిరంగంలో శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్లు కల్పించాలని ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్లో రూ 20వేల కోట్లు కేటాయించాలన్నారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు 20 శాతం నుండి 40 శాతంకు పెంచాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా ఎంపికైన బోను దుర్గా నరేష్, మాట్లాడుతూ.... ఏపీ సీఎం చంద్రబాబు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొని రావాలని కోరారు. అనంతరం ఏపీ బీసీ సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా కె అనిల్ కుమార్ యాదవ్ కు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందించడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా అనిల్ కుమార్ యాదవ్ ను పలువురు కలిసి శాలువ కప్పి సన్మానించారు.

## సీఎంను కలిసిన టీడీపీ నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సోమవారం రాత్రి కుప్పంలో పర్యటిస్తున్న సందర్భంగా పుంగనూరు టిడిపి నాయకులు సయ్యద్ సుహేల్ బాషా సద్దాం, నదీమ్, అస్లాం, అన్ను, అబ్దుల్, షబ్బీర్, పర్వేజ్ కలిశారు.

## గుత్తా ప్రమీలమ్మ మృతికి పలువురు సంతాపం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ రెడ్డిపల్లి గ్రామంలోని గుత్తా ప్రమీలమ్మ గుండెపోటుతో మృతి చెందింది. ప్రమీలమ్మ మృతదేహానికి టిడిపి నాయకులు మంగళవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, టిడిపి సీనియర్ నాయకులు రావిళ్ళ దేవరాజు నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వరప్రసాద్, బొమ్మేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటాద్రి నాయుడు, బూత్ కమిటీ కన్వీనర్ చిరంజీవి నాయుడు, మాజీ సర్పంచ్ మొగిలయ్య, మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.





# సంకల్ప బలం జీవిత సాఫల్యానికి మార్గదర్శకం

## - మెగా ఇంపాక్ట్ కార్యక్రమంలో యువతకు పలువురు వక్తల దిశ నిర్దేశం...

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు సాధించాలనే సంకల్ప బలంతో ముందడుగు వేస్తే జీవితం ప్రతి ఒక్కరు జీవితం సాఫల్యం అవుతుందని పలువురు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు యువతకు దిశా నిర్దేశం చేశారు. డాలర్స్ గ్రూపు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సహకారంతో, మెగా ఇంఫాక్ట్ వారి ఆధ్వర్యంలో యువతకు రెండు రోజులు పాటు తలపెట్టిన వ్యక్తిత్వ వికాస సదస్సు మంగళవారం మహతి కళాక్షేత్రంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణలు గంప నాగేశ్వరరావు, కమిషనర్ ఎన్ మౌర్య, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్ దివాకర్ రెడ్డి, వేణు కళ్యాణ్, ఐఏఎస్ ట్రైనర్ బాలలత అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత సామాన్య కుటుంబం గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన తాను ఈ స్థాయికి ఎదగడంలో ఎంతో కృషి ఉందని తెలిపారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలన్న నినాదంతో సమాజ శ్రేయస్సు కోసం ప్రజా సంక్షేమం కోసం తన సంపాదనలో కొంత వెచ్చిస్తూ సేవా కార్యక్రమాలు చేయూతనిస్తున్నానని తెలియజేశారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర ఎంతో అవసరమని తెలిపారు. అలాంటి యువతను సన్మార్గంలో నడుపుతూ వారిలో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సంకల్పంతో రెండు రోజులపాటు యువతకు ఉచితంగా మెగా ఇంపాక్ట్ సదస్సును చేపట్టడం జరిగిందన్నారు. ఈ సదస్సును ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అందులోకించాలని ఆకాంక్షించారు. కమిషనర్ ఎన్ మౌర్య మాట్లాడుతూ మారుమూల ప్రాంతానికి చెందిన తాను సాధించాలని లక్ష్యంతో నిరంతర ప్రయత్నం చేయడంతోనే నేడు ఐఏఎస్ అధికారిగా నిలిచానని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పయనిస్తూ తమ లక్ష్యాల సాధనలో నిరంతర ప్రయత్నంతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల సాధించాలని లక్ష్యం ఉంటే ఎంతటి అడ్డంకులు అయినా ఎదుర్కొని విజయం బాట పట్టవచ్చు అన్నారు. నిరంతర విద్యార్థుల అన్వేషణ సాగిస్తూ ఉన్నత లక్ష్యాల సాధనకై యువత ప్రయత్నించినప్పుడు వారి భవిష్యత్తు ఉజ్వల మౌతుందని తెలిపారు. ఐఏఎస్ ట్రైనర్ బాలా లత మాట్లాడుతూ సంకల్పం ఉంటే సాధించలేనిది ఏది ఉండదని, నిత్య ప్రయత్నంతో విజయం సాధించవచ్చుఅని తెలిపారు. ఇందుకు నిదర్శనం మహనీయుడు వివేకానంద స్వామి అని తెలియజేశారు. తాను మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన నిరంతర ప్రయత్నంతో ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు వేణు కళ్యాణ్ మాట్లాడుతూ ఓటమి ప్రతి ఒక్కరి జీవితానికి గునపాటమని, తద్వారాన్ని భవిష్యత్తులో విజయం సాధ్యమని స్పష్టం చేశారు. తాము చేసే ప్రయత్నంలో సమస్య ఎదురైన సమన్వయంతో ముందడుగు వేస్తే పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ద్వారా ఉన్నత లక్ష్యాల సాధనలో అవలంబించాల్సిన మార్గాలను గురించి ప్రజెంటేషన్ చేశారు. ఇంపాక్ట్ కన్వీనర్ నడ్డి నారాయణ మాట్లాడుతూ సమాజంలో వివేకానందుడు అబ్రకం లింకన్, మదర్ తెరిసా, అబ్దుల్ కలాం, వంటి వారు నిరంతర ప్రయత్నంతో లక్ష్యాలు సాధించి చిరస్మరణీయులుగా చరిత్రలో నిలిచారన్నారు. ఇలాంటి వారిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకుని అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, అన్నదాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2000 మంది విద్యార్థులు యువతి యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ కన్వీనర్లు తహసున్నీసా బేగం, విభూషణ శర్మ, డాలర్స్ గ్రూపు సిబ్బంది పాల్గొన్నారు.

**- డాలర్స్ ఫౌండేషన్ వారు ఇలాంటి కార్యక్రమాలు చెప్పడం ఆనందంగా ఉంది**
**: వి.లీలా కృష్ణ బీటెక్ స్టూడెంట్.**



ఇప్పుడు ఉన్నటువంటి జనరేషన్‌లో ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి. ఈ ప్రోగ్రాంలో ఆధ్యాత్మికతతో పాటు, ఐఏఎస్ ఐపీఎస్‌కు ఎలా ప్రిపేర్ అవ్వాలి, సమాజంలో ఎలా మెలగాలి, హెల్త్, వెల్త్, కుటుంబం గురించి ఇంకా ఎన్నో విషయాలు, గుర్తింపు పొందిన అనుభవిజ్ఞులు వారిచే ఇలాంటి కార్యక్రమం చేపట్టడం చాలా ఉపయోగకరంగా ఉంది.



**- మెగా ఇంపాక్ట్ ప్రోగ్రాం చాలా బాగుంది**
**: భువనేశ్వరి**
**ఎస్వీయూ ఇంజనీరింగ్ స్టూడెంట్**

ముఖ్యంగా యువతకి ఎడ్యుకేషన్ పరంగా, జాబ్ కొరకు, కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, ఇలాంటివి చాలా ఉపయోగపడు తున్నాయి.

## తిరుమణ పల్లిలో ఇసుక మాఫియా!

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్ల గ్రామ పంచాయతీ తిరుమణ పల్లి పెద్దచెరువులో మంగళ వారం ఉదయం జేసిబి సహాయంతో ఇసుకను తవ్వారు. చెరువులోని వంకలో కొందరు రాత్రికి రాత్రే జేసిబి పెట్టుకుని,సుమారు నాలుగైదు ట్రాక్టర్ల ఇసుకను తరలించారు.ఈ విషయం తెలిసిన వెంటనే రెవిన్యూ సిబ్బంది హటాహుటిన అక్కడికి చేరుకున్నారు.అప్పటికే ఇసుకాసురులు బిచానం ఎత్తేశారు.ఐతే అధికార పార్టి నాయకులే ఎవరికీ తెలియకుండా ఇసుకను లోడి ఉంటారని గ్రామస్తులు అంటున్నారు.కావున ఉన్నతాధికారులు పుదిపట్ల,తిరుమణం పల్లి చెరువుల వద్ద అనునిత్యం నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుచున్నారు.



## పుదిపట్లలో అథ్లెటిక్ మీట్



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుంగనూరు జోన్ క్రీడల్లో భాగంగా పుదిపట్ల వేదికగా అథ్లెటిక్స్ మీట్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి, తిరుమలమ్మ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ మనోహర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఉదయ్ కుమార్ రెడ్డి, పి.యల్.సుధాకర్ పాల్గొన్నారు. బాబు రెడ్డి, తిరుమణపల్లి, పుదుపట్ల బాబు రెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు. మొదటిరోజు సగం ఈవెంట్స్ నిర్వహించారు. మిగిలిన ఈవెంట్స్‌ని మరుసటి రోజు పూర్తి చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకి సంబంధించిన పాఠశాలల నుండి నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయులు టి రామచంద్ర, టి వెంకటేష్, కరుణాకర్, చిన్నప్ప, రాజేంద్ర, నితిన్, ఉమా, శారద, నీలవేణి, మృదుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాకాల సిఐగా సుదర్శన్ ప్రసాద్

**పాకాల, మేజర్ న్యూస్:** పాకాల పోలీస్ స్టేషన్‌లో పాకాల సిఐగా సుదర్శన్ ప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. పోలీస్ సిబ్బంది, పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తిరుపతి ఎస్పీ ఆఫీస్ వి.ఆర్ నుంచి బదిలీపై పాకాల సి.ఐగా మంగళవారం బాధ్యతలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని,ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా కోడిపందాలు, పేకాట, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# రెవెన్యూ సదస్సులతో రైతుల కష్టాలు దూరం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** రెవెన్యూ సదస్సులతో రైతుల కష్టాలు దూరమవుతాయని టిడిపి మండలాధ్యక్షుడు మాధవరెడ్డి అన్నారు మంగళవారం మాగాండ్లపల్లిపంచాయతీలోని మాగాండ్లపల్లిగ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనేక భూ ఆక్రమణలుజరిగాయని రైతులు రెవెన్యూ ఆఫీసర్ లు చుట్టూ తిరిగిన పట్టించుకునే నాధుడు కరువయ్యారని కూటం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లోకి అధికారులు వచ్చి వారి సమస్యలను అడిగి మరి వారి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో మండల సర్వే శ్రీనివాస మాట్లాడుతూ మాట్లాడుతూ న్యాయబద్ధంగా గ్రామ ప్రజలకు భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారుప్రజల వద్ద నుండి వినతి పత్రాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెవిన్యూ సిబ్బందిరైతులు పాల్గొన్నారు.




## వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని ఏపీఆర్ఎస్ఏ, ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ను వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికపాటి బ్రహ్మయ్య, చిత్తూరు జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా నాయకులు వై.లక్ష్మణ, టి.కోదండన్ కలసి వినతి పత్రం సమర్పించారు. విజయవాడలో వీఆర్‌ఏల సమస్యల పరిష్కారం కోసం బొప్పరాజు వెంకటేశ్వర్లును కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వీఆర్‌ఏల సమస్యలైన పేస్కేల్, ప్రమోషన్లు వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. అనంతరం బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తమ వంతు సహకారాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు.



## ఎమ్మెల్యే చొరవతో రోడ్డు సమస్యకు పరిష్కారం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చొరవతో దీర్ఘకాలికంగా ఉన్న రోడ్డు సమస్యకు మంగళవారం పరిష్కారం లభించింది. దీంతో ఆ మార్గ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పూడి- ఇలగనూరు మధ్య రోడ్డు నిర్మాణం చేయాలని చాలా కాలంగా ప్రతిపాదన ఉంది. వైసీపీ హయాంలో రాజకీయ కారణాలతో ఈ రోడ్డు చేయకుండా ఆ పార్టీ వారు అడ్డుకున్నారు. బొజ్జల ఎమ్మెల్యేగా కాగా ఈ సమస్య స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పాల సంఘరా సంఘం మాజీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు కూడా అక్కడకు వెళ్లారు. పూడి, ఇలగనూరు రైతులతో చర్చించారు. రోడ్డు సమస్య పరిష్కరించినందుకు ఆ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియచేశారు.



## మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్ ప్రారంభం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని మదర్ తెరెసా ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ అండ్ డేటా సైన్స్ కృత్రిమ మేదస్సు డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో డిప్ జనరేటివ్ లెర్నింగ్ అనే అంశంపై ఐదు రోజులు జాతీయ వర్క్ షాప్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బెంగళూరుకు చెందిన న్యూ ప్రాసెస్ అనే కంపెనీ సీఈఓ విజయ్ పవన్ పులి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ విభాగంలోని 2,3 సంవత్సరం విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. డిప్ జనరేటివ్ లెర్నింగ్ అనేది ఆధునిక ఉత్పాదకత ఫౌండేషన్ మోడల్ లకు మూలాధారం ఈ నమూనాలు ప్రశ్నలకు సమాధానంవ్వడం వచనం నుండి చిత్రాలను రూపొందించడం కంటెంట్ ను వ్రాయడం వంటి క్లిష్టమైన పనులను నిర్వహించడానికి అవసరమైన డేటాపై శిక్షణ పొంది సాంకేతికతలను ఉపయోగిస్తుంది. ఈ వర్క్ షాప్ జరిగే ఈ ఐదు రోజుల్లో పైన తెలిసిన అంశాలపైన విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం రవీంద్రబాబుతో పాటు చైర్మన్ ఎం ఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, హెచ్ ఓ డి లోకేష్, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నా



(మొదటిపేజీ తరువాయి)

అందించడమే లక్ష్యంగా జననాయకుడు పోర్టల్‌ను రూపొందించామని, మొదటి కుప్పంలో దీన్ని అమలు చేసి ఆపై రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ కుప్పం ప్రజల రుణం నేను తీర్చుకోలేను. నన్ను 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. మారుమూల ప్రాంతమైన కుప్పం నియోజకవర్గంలో మరో పార్టీ జెండా ఎగరలేదు. రాబోయే ఐదేళ్లలో కుప్పాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా స్వర్ణ కుప్పం విజన్-2029కి రూపకల్పన చేశాము. ఇప్పుడు కుప్పం ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయడం కోసం జన నాయకుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము.

**నాపై మూడు బాధ్యతలున్నాయి:-** నేను పార్టీ అధ్యక్షుడిని. కుప్పం ఎమ్మెల్యేని. రాష్ట్ర ముఖ్యమంత్రిని. నాపై మూడు రకాల బాధ్యతలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో టీడీపీ కార్యకర్తలు మేమిచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లేయించారు. పార్టీ అధ్యక్షుడిగా ఆ హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అలాగే కుప్పం ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజల బాగోగులు నేను చూసుకోవాలి. స్థానికులు వారిసమస్యలపై వినతి పత్రాలు ఇచ్చేందుకు వీలుగా జన నాయకుడు పోర్టల్ తీసుకొచ్చాం. ఇక్కడ నా పిఏ, కడా అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారు. నేను ఎమ్మెల్యేగా చేయాల్సిన బాధ్యతలను వారు నాకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుంటారు. తద్వారా బాధితుల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాను. ఇక ప్రభుత్వ సమస్యలన్నీ వెళతాయి. గ్రీవెన్స్, భూ సమస్యలు, సీఎంఆర్ఎఫ్ వంటివి ప్రభుత్వం చూస్తుంది.

**టీడీపీ కార్యకర్తలను ఎంటర్ ప్రెన్యూర్‌గా తయారుచేస్తాం**

పార్టీని తమ భుజాలపై మోస్తున్న కార్యకర్తలను ఎంటర్ ప్రెన్యూర్లుగా తయారుచేస్తాం. టీడీపీ సభ్యత్వాలు కోటికి చేరువగా రావడం సంతోషాన్నిస్తోంది. టీడీపీకి కార్యకర్తలే బలం. కష్ట సమయంలో పార్టీకి అండగా నిలబడ్డ కార్యకర్తలను కుటుంబసభ్యుల్లా చూసుకుంటున్నాము. ప్రతి కార్యకర్తకు రూ.5లక్షల ప్రమాద బీమా అందిస్తున్నాము. వారి పిల్లల చదువులు, ఉద్యోగ, ఉపాధికి ఆర్థిక చేయూత అందిస్తున్నాము. పార్టీ కార్యకర్తలకు ఆమోదయోగ్యమైన వారికే పదవులు ఇస్తాము.

**వ్యవస్థలను నాశనం చేసి పోయారు:-** గత పాలకులు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. అప్పులకుప్పగా రాష్ట్రాన్ని మార్చేశారు. అరాచక పాలనను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధించారు. జైలుపాలు చేశారు. చివరకు మీడియా ప్రతినిధులపైనా కేసులు పెట్టారు. ఒక ఆర్డర్ తెచ్చి మీడియాపై కేసులు ఎత్తివేస్తాము. భూముల దస్త్రాలన్నింటినీ తారుమారు చేసినఘనులు వైసీపీ నేతలు. భూములను కబ్జా చేసేశారు. రెవెన్యూ సదస్సుల్లో ఆ దస్త్రాలన్నింటినీ సరిదిద్దుతున్నాం. యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు తీసుకొస్తున్నాము. రాష్ట్రంలో కరువును పారద్రోలి, నీటి భద్రత కల్పించేందుకు గోదావరి పెన్నా నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టాము. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకొస్తాను. ఆపై కుప్పానికీ నీరు అందిస్తాను. అలాగే హంద్రినీవా పనులను జూన్ కల్లా పూర్తి చేసి కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.





## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా
# కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ, సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనంద నిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను పవిత్రమైన పరిమళ జలాన్ని ప్రోక్షణ చేసి, నీటితో శుభ్రంగా కడుగుతారని చెప్పారు. కాగా, స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, సాంబశివరావు, రాజశేఖర్ గౌడ్, సుచిత్ర యెల్లా, పనబాక లక్ష్మి, అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, సివిఎస్‌వో శ్రీధర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.

# బోటు సందర్శకులకు భద్రత ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్**



**తడ, మేజర్‌న్యూస్:** ఈనెల 18, 19, 20 తేదీలలో నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 నేపథ్యంలో తడ మండలం భీములవారి పాలెం సమీపంలోని పులికాట్ సరస్సులో సందర్శకుల కొరకు బోటింగ్ ఏర్పాటు, వారి భద్రత తదితర ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత అధికారులతో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ వేముల వారి పాలెం ఓడరేవు లో 35 బోట్లు ఏర్పాటు చేయాలని, బోటులో ప్రయాణించే ప్రతి ప్రయాణికునికి లైఫ్ జాకెట్ తప్పకుండా ఉండాలని, అలాగే సెక్యూరిటీ ప్రమాణాలు పాటించాలని, ప్రతి బోటుకు ఇద్దరు గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేయాలని జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజును ఆదేశించారు. పర్యాటకులు చాలామంది పులికాట్ సరస్సు నందు ఆహారం కొరకు వచ్చే ఫేలికాన్ పక్షులు, ఫ్లెమింగో తదితర పక్షులు ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేసి సందర్శకులను ఆకట్టుకుంటాయని, సందర్శకుల భద్రత ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు సూచించారు. పలువురు స్థానికులు పలుసమస్యలు తెలుపగా అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రాధిక, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి నారాయణ రెడ్డి, డిఎఫ్ఓ రమణయ్య, తాసిల్దార్ శరత్ బాబు, ఎంపీడీవో ఎన్ విజయకుమార్, మండల అధ్యక్షుడు రఘు రెడ్డి, తడ సర్పంచ్ కెలివి ఆర్ముగం, రామాపురం సర్పంచ్ టీకే శ్రీనివాసన్, బొమ్మన శ్రీధర్‌లు పాల్గొన్నారు.



# నేడు తిరుమల నుండి ప్రయాగ్ రాజ్‌కు శ్రీవారి కళ్యాణ రథం ప్రారంభం

## మహా కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం



**తిరుమల, మేజర్‌న్యూస్:** హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ రాజ్(అలహాబాద్) వద్ద జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక కుంభమేళాకు విచ్చేసే కోట్లాదిమంది భక్తులకు శ్రీవారి దర్శనాన్ని కల్పించేందుకుగాను టీటీడీ నమూనా ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలియజేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రయాగ్ రాజ్‌లోని సెక్టార్ 6, భజరంగ్ దాస్ రోడ్డులోని నాగవాసుకి ఆలయ సమీపంలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిన 2.89 ఎకరాల్లో శ్రీవారి నమూనా ఆలయ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాది భక్తులు శ్రీవారి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా తిరుమల తరహాలో స్వామివారి కైంకర్యాలు, ఉత్సవాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

ప్రతిరోజు తిరుమల తరహాలో నిత్యం సుప్రభాతం నుండి ఏకాంత సేవ వరకు అన్ని సేవలు నిర్వహిస్తామన్నారు. జనవరి 18, 26, ఫిబ్రవరి 3, 12 తేదీలలో శ్రీవారి కల్యాణాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తునట్లు చెప్పారు. మహా కుంభమేళాలో శ్రీవారి నమూన ఆలయ నిర్వహణ, భక్తుల సౌకర్యాల ఏర్పాటుకు టీటీడీ నుండి అర్చక స్వాములు, వేద పండితులు, వివిధ విభాగాల సిబ్బందిని ప్రయాగ్ రాజ్ కు పంపుతున్నట్లు తెలిపారు. తిరుమల నుండి ప్రయాగ్ రాజ్ కు 8వ తేది ఉదయం 7 గంటలకు శ్రీవారి కళ్యాణ రథం బయలుదేరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# 11న వడ్డెర ఓబన్న 25వ జయంతి

**- వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ వెల్లడి**




**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** ఈనెల 11వ తేదీ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర్ల ఆశాజ్యోతి వడ్డెర ఓబన్న 218 వ జయంతి ఉత్సవాలను స్థానిక బస్ స్టేషన్ సమీపంలోని భారీ జాతీయ జెండా పుస్తకం వద్ద నిర్వహించనున్నట్లు వడ్డెర సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్ వెల్లడించారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం రాయలసీమ అధ్యక్షుడు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ మాట్లాడుతూ..ఓబన్న జయంతిని పురస్కరించుకునే స్థానిక బాలాజీ కాలనీ జ్యోతి రావు పూలే విగ్రహం నుండి బస్టాండ్ సమీపంలోని భారీ జాతీయ జెండా స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించి,అక్కడే ఓబన్న ఫోటోకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పిస్తామన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు. తాజాగా జరిగిన ప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగల నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటి, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. తమ వడ్డెర కులస్తులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని విధాల వెనుకబడి ఉన్నారని వాపోయారు. గత వైసిపి ప్రభుత్వంలో 139 కులాలు ఉన్న బీసీ సామాజిక వర్గంలో కేవలం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం బాధాకరమన్నారు.అదే ప్రస్తుత కోటమి ప్రభుత్వంలో బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, నిధులు సైతం ఎనిమిది వందల అరవై నాలుగు కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వడ్డెర కులస్తులందరూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేయడం జరిగిందన్నారు.ఆఖరుగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించాలని కోరారు. సమావేశంలో జిల్లా వడ్డెర సంఘం నూతన కార్యవర్గ సభ్యులు రమణ, బాల, సుబ్రహ్మణ్యం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలలోని పంచాయతీల్లో నిర్వహించిన పారిశుద్ధ్యం పనులను ఎంపీడీఓ చంద్రమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు, సురేందర్ నగరం, కేపీ అగ్రహారం, ముక్కరవానిపల్లి, టికేయంపేట, కొటార్వేడు, కేఎం పురం, పాదిరి కుప్పం, అన్నూరు, కార్వేటినగరం మేజర్ పంచాయతీ ప్రభుత్వ కార్యాలయం వద్ద నిర్వహించిన పారిశుధ్య పనులను పరిశీలించారు, వీధి దీపాలు, మురికి కాలు శుభ్రం చేయడం, రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించడం పనులను నిర్వహించారు. త్రాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ నిర్వహించారు ఇరువైపులా చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఈవోపీఆర్డి నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ కార్మికులు, హరిత రాయబారులు పాల్గొన్నారు.

## కాకినాడ మహాసభల్లో మండల యూటీఎఫ్ నాయకులు



పెద్దపంజాణి, మేజర్ న్యూస్: కాకినాడలో జరుగుతున్న యూటీఎఫ్ 17వ విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహా సభల్లో భాగంగా జరిగిన ఉపాధ్యాయుల మహా ప్రదర్శనలో మండలం నుంచి అధిక సంఖ్యలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా యుటిఎఫ్ అకడమిక్ సెల్ నాయకుడు వెంకటేశ్వర రెడ్డి యాదవ్ మాట్లాడుతూ 25 సంవత్సరాల ముందు 75 శాతం మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చదువుతుండగా, నేడు దాదాపు 50 శాతం మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ బడుల్లో చదువుతున్నారని, క్రమేణా ప్రభుత్వ విద్యా రంగం ప్రైవేటీకరణ దిశగా వెళుతున్నదని దీనికి కారణం గత ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు ఆదేశాలను పాటించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక పోవడమే అని,చాలా పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా వుండడం, ప్రాథమిక పాఠశాలల నుంచి 3,4,5 తరగతులను అశాస్త్రీయంగా ఉన్నత పాఠశాలల్లో కలిపి ఉపాధ్యాయులను నియమించక పోవడం, ఉన్నత పాఠశాలల్లో అరకొర ఉపాధ్యాయులతోనే బోధన సాగించడం, ఉపాధ్యాయులకు సరైన శిక్షణ ఇవ్వకుండా, అన్ని తరగతుల్లో ఒకేసారి జాతీయ, అంతర్జాతీయ సిలబస్ విధా నంతో, ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టడం, ఉపాధ్యాయులకు అనవసర యాప్‌లతో పని ఒత్తిడి పెంచి బోధనకు అవకాశం లేకుండా చేయడం లాంటి చర్యలతో గ్రామీణ పేద పిల్లలు విద్యకు దూరం అవుతున్నారన్నారు. ఇలాంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని, లేని ఎడల యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ఎంతటి పోరాటాలు చేయడానికైనా సిద్ధంగా వుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రమణ, శ్రీనివాసులు, శంకర్ రెడ్డి, వెంకటేష్, బాలాజీ, నర్సింహులు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సదస్సులు నిర్వహణ




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ప్రజలకు రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఉమ్మడి టిడిపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టి సమస్యల పరిష్కారానికి సదస్సులు నిర్వహిస్తున్నారు. తాసిల్దార్ నాగరాజు తెలిపారు ఈ సందర్భంగా జరిగిన రెవెన్యూ సదస్సుకు సంబంధించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలకు సంబంధించి ఇచ్చే ప్రతి అర్జీకి ప్రభుత్వం రెవెన్యూ అధికారుల ద్వారా తప్పకుండా పరిష్కారం చేస్తుందని తెలిపారు. ఆస్తిపాస్తులను అన్నదమ్ములు భాగ పరిష్కారాల కొరకు ప్రజలు అర్జీలు సమర్పించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిటి త్యాగరాజు, ఆర్ ఐ కిరణ్ కుమార్, మండల సర్వేర్ బాబు, వీఆర్వోలు అనుబంధం శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ గో బ్యాక్




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ద్రోహం చేసిన మోడీ గో బ్యాక్ అంటూ సిపిఎం నాయకులు నినాదాలు చేశారు. ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, కడప స్టీల్ పరిశ్రమలను అటకెక్కించిన మోడీ ఏమొఖం పెట్టుకొని నేడు విశాఖ వస్తున్నారంటూ విమర్శించారు. ప్రధాని మోడీ విశాఖ పర్యటనను మంగళవారం సీపీఎం నాయకులు శ్రీకాళహస్తి అంబేద్కర్ కూడలి వద్ద గో బ్యాక్ మోడీ అంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయడాన్ని ఆపాలంటూ కార్మికులు ఓ పక్క పోరాటాలు చేస్తుంటే పట్టించుకోని మోడీ, మిట్టల్ స్టీల్ పరిశ్రమకు చేయూతనిచ్చేందుకు విశాఖ వస్తుండడం సిగ్గుచేటన్నారు. 'పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణసంకటం' అన్న సామెతన కడప ఉక్కు పరిశ్రమ విషయంలో కేంద్రం రాయలసీమ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఓడరేవులు, రోడ్లు, రైల్వే లైన్లు, సోలార్ గాలిమరల విద్యుత్ ఉత్పత్తి పేరుతో రాయలసీమలోని వేల ఎకరాలు భూములను అదానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబట్టేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధమైనా, నిలదీయలేని పరిస్థితిలో ప్రతిపక్ష పార్టీ వైసిపి, కూటమి అధికారంలో ఉన్న కూటమి పార్టీలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. వామపక్షాలు, ముఖ్యంగా సిపిఎం రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రాన్ని నిలదీస్తోందని స్పష్టం చేశారు. నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, కుమార్, రాధమ్మ, వెంకటేష్, లాల్ బాషా, రషీద్, అన్వర్ బాషా, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఉద్యోగులకు చాకచక్యం అవసరం

**- పలమనేరు ఏపీఎన్జీజీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు**

**పలమనేరు, మేజర్ న్యూస్:** ఇప్పుడు సమాజంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఉద్యోగులకు విధి నిర్వహణలో చాకచక్యం చాలా అవసరమని పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు పేర్కొన్నారు. స్థానిక ఎన్జీఓ హెూం నందు ఏర్పాటు చేసిన సంఘం కార్యవర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులు దైనందిన విధి నిర్వహణలో ప్రజలకు అందించే సేవలలో భాగంగా, వివిధ రూపాలలో, వివిధ వర్గాల నుండి ఒత్తిడులు ఎదుర్కోవడం నిత్య కృత్యం అయిందన్నారు. కొన్ని శాఖలలో, కొంత మంది ఉద్యోగులు, అధికారుల అసహజమైన విపరీత ధోరణుల వల్ల ప్రజలలో ఉద్యోగుల పట్ల చెడు అభిప్రాయం ఏర్పడుతోందని, ఇటువంటి వారిని ప్రోత్సహించడం సమాజానికి చేటు తెస్తుందని తెలిపారు. ఉద్యోగి నిబంధనలు పాటించడంలో తడబడినప్పటికీ,



ధర్మంగా న్యాయంగా విధులు నిర్వహించడం తప్పకుండా వీలవుతుందని, అటువంటప్పుడు వారికి ప్రజామోదం తప్పక లభిస్తుందని తెలిపారు. పింఛన్ల పంపిణీ ఒకటవ తేదీ చేపట్టడం సక్రమమే కానీ వేకువ జామున 5 గంటల నుండి పంపిణీ చేయాలని ఒత్తిడి తేవడం సరికాదని, దీనివల్ల ముఖ్యంగా మహిళా ఉద్యోగులకే గాక వారి వద్ద ఉండే డబ్బుకు కూడా భద్రత లేదన్నారు. కుందేలు పరుగు లాగా పెరుగుతున్న ధరలు, తాబేలు నడకలాగా కూడా పెరగని జీతాలు మధ్య ఉద్యోగులు జీవిస్తున్నారని పేర్కొన్నారు. కార్యదర్శి జయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీల మేరకు సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగులకు విడుదల చేయాల్సిన జి.పి ఎఫ్, ఏపిజిఎల్ఐ, సరెండర్ లీవ్, కరువు భత్యం బకాయిలు, మంజూరు చేసి, మధ్యంతర భృతి ప్రకటించి పే రివిజన్ కమీషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షుడు సోమ సుందర్ రెడ్డి ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు,మోహన్ రాం ప్రసాద్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు రమణ, కార్యవర్గ సభ్యులు, నాగేశ్వరి, షమీమ్,కుమార్,పుష్ప దాము, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపస్ సెలక్షన్‌లో ఎంవిఆర్ కళాశాల విద్యార్థులు

**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలో గల సాయి నగర్ వద్ద ఉన్న ఎం.వి.ఆర్ కళాశాలలో జరిగిన క్యాంపస్ సెలక్షన్ లో టెక్ మహేంద్ర కంపెనీకు 15 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం.వి.ఆర్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి2.5 లక్షల జీతం పొందుతారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఎంతటి విజయానికి కారకులైన అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధా అభినందించారు.




## మామిడి పంటలో వర్షాలతో పూత ఆలస్యం



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మామిడి పంటలో వర్షాలు ఎక్కువగా పడటం వలన పూత ఆలస్యం అవుతుందని ఉద్యాన వన శాఖాధికారిని సంతోషి కుమారి అన్నారు. ఆమె మంగళవారం మండలంలోని బండక్రింద పల్లి రైతు సహాయ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా మామిడి పంటలో పూత ఆలస్యం అవుతుందన్నారు. నీటి ఎద్దడితో కూడిన, కరువు ఏర్పడడం వలన పూత రావడం ఆలస్యం అయిందన్నారు. దీనికి గాను మన ప్రాంతంలో ముందుగా రావలసిన పూత లేటుగా వస్తుందన్నారు. అయితే మామిడి రైతులు మోనోక్రోట్ ఫాస్ లీటర్ కు 2 మిల్లీలీటర్లు, 2 గ్రాముల బోరాన్, 13.0.45 లను 10 గ్రాముల వంతున పిచికారి చేయాలన్నారు. చౌడేపల్లి మండలంలో 2500 ఎకరాలు, సోమలలో 5000 ఎకరాలు, పులిచెర్లలో 12000 ఎకరాలు, సదుం లో 5500 ఎకరాలు, రొంపిచెర్ల లో 5200 ఎకరాల్లో మామిడి పంటను రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారుల సూచనలతో పండ్ల తోటలను రైతులు సాగు చేయాలని సూచించారు.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్ట ణంలోని బృందావన కాలనీలో గల యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసి యువతకు క్రీడల యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఆరోగ్యంగా ఉండా లంటే క్రీడలు ఎంత ముఖ్యమని యువత చెడు దోవ పట్టకుండా మంచి అలవాట్లు వైపు నడవడా నికి క్రీడలు ఎంత దోహదం చేస్తాయని ప్రతి ఒక్కరూ క్రీడలు పట్ల మక్కువ పెంచుకొని క్రీడల్లో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంటోనీ, చందు, శంకర్, నాగరాజు, అరుణ్, చంద్రు. క్రీడాకారులు పాల్గొన్నారు.





## పార్టీ కోసం కష్టపడిన యువతకు న్యాయం చేయండి

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి కుప్పం నియోజకవర్గంలో పార్టీ కోసం కష్ట పడిన యువత కి అన్ని విధాలుగా న్యాయం చేయాలి అని ముఖ్యమంత్రికి తెలియచేసిన కర్లగట్టు పంచాయతీ యువ నాయకుడు గిరిధర్ తెలిపారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రికి యువత తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముగిసిన రెవెన్యూ సదస్సులు

**- భూ సమస్యల పరిష్కారానికి ప్రజల వినతులు**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో గ్రామ రెవెన్యూ సదస్సులు మంగళవారం మండలంలోని అనుప్పల్లి పంచాయతీలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి అధికంగా వినతులు వచ్చాయని తాసిల్దారు వెంకటరమణ చెప్పారు. ప్రజలు ఇచ్చిన వినతులను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనుప్పల్లి లో జరిగిన సదస్సులో 115 అర్జీలువచ్చాయని తెలిపారు. వీటికి సంబంధించి అర్జీదారులకు రసీదులు ఇచ్చామన్నారు. ప్రభుత్వం చెప్పిన గడువులోపు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు లక్ష్మీనారాయణ, వీఆర్వో లు, అనుప్పల్లి పంచాయితీ సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ బిందు మాధవి, తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్దన్ చౌదరి, జవది ప్రకాష్ యాదవ్, సోము రాయల్, సిద్దయ్య యాదవ్, సోమశేఖర్ శెట్టి, దేవరాజులు రాయల్, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, పురుషోత్తం రెడ్డి, మహేష్ రాయల్,ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, టీడీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగారమ్మ గుడి ఏరియా ప్రజలకు 100 కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బంగారమ్మ కాలనీ. కైలాసగిరి కాలనీ. ప్రజలు లోవోల్టేజ్ విద్యుత్ కారణంగా ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. దీని వలన ఇంట్లో లైట్లు వెలగకపోవడం ఫ్యాన్లు తిరగకపోవడం చాలా ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను పరిష్కరించాలని. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కోరగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తక్షణమే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి "100కేవీ ట్రాన్స్ఫార్మర్ కరెంటు పోల్స్ నాటించి అక్కడ లైన్ లాగడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ మా సమస్యను ఎంతో మంది అధికారులతో మొరపెట్టుకున్న ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదు కనీసం వచ్చి చూడనూ లేదు అని వాపోయారు. సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.



## టీడీపీ నేత బాబురావు పార్థిదేహానికి నివాళులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలంలోని కారుమంచి వారి కండ్రిగ గ్రామా నికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తొప్పాని బాబు రావు సోమవారం గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసు కున్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్ కారుమంచి వారి కండ్రిగ వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించా రు.కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం మట్టి ఖర్చులు కింద కుటుంబ సభ్యులకి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయా న్ని అందజేశారు.కుటుంబ సభ్యు లకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పు డు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ నాయకులు బిరద వాడ నారాయణ,మల్లారవి తొప్పాని వెంకటరమణయ్య, పల్లెలి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి గురజాడ

**- ప్రజా కళావేదిక' ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన ఉత్సవం డా" యుగంధర్**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు గురజాడ అప్పారావు అని చర్మవ్యాధుల నిపుణులు, సినీ నిర్మాత అయిన డాక్టర్ యుగంధర్ అన్నారు. తిరుపతిలోని టంగుటూరి ప్రకాశం పంతులు ఉన్నత పాఠశాల నందు మంగళవారం జరిగిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు అని కొనియాడారు. గురుజాడ అప్పారావు గొప్ప వ్యక్తిత్వాన్ని వివరించారు. అలాగే పిల్లలు ఏ విధంగా శుభ్రతగా ఉంటే చర్మ వ్యాధులు రావో వివరంగా వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టంగుటూరి ప్రకాశం పంతులు టి పి పి ఎం మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులైన ఆనంద్ మాట్లాడుతూ ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు పై గత నెల వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రజా కళావేదిక వ్యవస్థాపకులు అరవ జయపాల్ మాట్లాడుతూ ఎప్పటికీ మన మాతృ భాషపై పట్టు విడవకూడదని, మన తల్లి భాషను మనం ఎక్కడున్నా గౌరవించాలని దానికి ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల ప్రధానం, సర్టిఫికెట్స్ పంపిణీ చేయడం జరిగింది.



## లక్షలు ఖర్చుపెట్టి కట్టారు వృథాగా విడచారు!

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో బత్తలాపురం కు వెళ్ళే దారిలో ప్రభుత్వం ధనం 5.50 లక్షల నిర్మించిన దోభీఘాట్ నిరుపయోగంగా ఉంది.ఈ దోభీ ఘాట్ ను 02-09-2018 వ సంవత్సరంలో నిర్మాణము చేశారు.ఐతే అప్పట్లో బిల్లులు చేసుకోవడానికి, తూతూ మంత్రం గా నాసిరకంగా నిర్మించారు.తర్వాత వాటిని వాడుకలోకి తేవడం మరిచారు.రాజకీయ నాయకులు ఈ విధముగా కాంట్రాక్టర్ల అవతారమెత్తి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుంటే ప్రశ్నించాల్సిన ప్రజలు నిద్రావస్థలో ఉన్నారు.అవినీతిని ప్రశ్నిస్తే ఎప్పుడు ఎటువంటి కేసులు బనాయిస్తారోనని ప్రజలు భయపడుచున్నారని,కావున ప్రశ్నించని వాళ్ళు తమకు అన్యాయం జరిగితే అప్పుడు బాధపడాల్సి వస్తుందని,ప్రజాధనం ఈ విధముగా దుర్వినియోగం అవుతుంటే చూస్తూ ఊరుకోకూడదని,మన మందరం అవినీతిని ప్రశ్నిద్దాం అంటూ సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షురాలు ఉత్తరాది గీత అన్నారు.ఇకనైనా అధికారులు స్పందించి దోభీఘాట్ ను ఉపయోగం లోకి తేవాలని ఆవిడ అన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగు రైతులకు వరం

**- అమ్మ ఫాక్స్ సీఈవో రంగనాయకులు**

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ఆయిల్ ఫామ్ తోటల సాగు రైతులకు వరమని ఆయిల్ ఫామ్ అమ్మ ఆయిల్ సీఈవో రంగనాయకులు మంగళవారం మండలంలోని నెల వాయి రైతు భరోసా కేంద్రంలో ఆయిల్ ఫామ్ రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం శ్రీరంగరాజుపురం మండలంను అమ్మ ఆయిల్ ఫామ్ కు మంజూరు చేసిందని అమ్మ ఫోన్ ద్వారా రైతులకు ఉచితంగా మొక్కలు అందజేస్తామని సలహాలు సూచనలు కూడా ఇస్తామని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు విధానము సస్యరక్షణ మిగతా పంటలతో పోలిస్తే వచ్చే దిగుబడులు గురించి గతంలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతులు గూర్చి స్క్రీన్ ద్వారా అవగాహన కల్పించారు. కోకో, అరటి, బొప్పాయి, వక్క, మిరియాలు, పైనాపిల్ అంతర్ పంటలుగా సాగు చేయొచ్చని, సమీకృత వ్యవసాయం తో తక్కువ పొలంలో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని రైతులకు తెలియజేశారు. డిస్ప్లే ద్వారా రైతులకు చూపించారు. రైతుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు ఉద్యానవన శాఖ అధికారి లోకేష్ అమ్మ ఆయిల్ ఫామ్స్ ప్రతినిధి మహేష్, ఆయిల్ ఫామ్ రైతు రఘుపతి నాయుడు, రైతులు పాల్గొన్నారు.



## లక్ష్మీదర్ కుటుంబానికి న్యాయం చేయండి

**ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డితో తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం గుండేలిగుంట పంచాయతీ కొత్త కండ్రిక గ్రామానికి చెందిన తొండు సురేష్ కుమారుడు తొండు లక్ష్మీదర్ అనే అబ్బాయి డిసెంబర్ 15 వతేదీ జోరుగా ప్రవహిస్తున్న, కూత వేటు దూరంలో ఉన్న వాలగల మంద కాలువలో స్నేహితులతో కలసి ఈతకు వెళ్లి మొట్ట మొదటిగా లక్ష్మీధర్ దూకడంతో ఇరువై అడుగుల లోతులో ఇరుక్కోవడంతో తొట్టంబేడు సీఐ తిమ్మయ్య, ఎస్సై ఈశ్వరయ్య. పోలీస్ యంత్రాంగం సాహసోపేతంగా గాలింపు జరపడంతో మరుసటి దినం అగ్నిమాపక సిబ్బంది సహాయంతో బాలుని శవాన్ని వెలికి తీసి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. అనంతరం విరూపాక్షపురంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. జిల్లా కలెక్టర్ ఆర్డిఓకి సమస్యను విన్నవించుకోవడంతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పందించి వారి కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే సూచన మేరకు ఎమ్మార్వో మధుసూదన్ రావు ఫైలును త్వరితగతిన ఆర్డిఓకి. కలెక్టర్ కి పంపిన తర్వాత మంగళవారం ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డిని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, జనమాల గురవయ్య, తొండు గున్నయ్య ఆర్డిఓ కార్యాలయంలో త్వరగా న్యాయం జరగాలని కోరారు. అనంతరం ఆర్డీవో స్పందిస్తూ త్వరలోనే న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



# భక్తులకు మరింత బాధ్యతాయుతంగా సేవలు అందించాలి

## టీటీడీ జేఈఓ ఎం.గౌతమి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మరింత బాధ్యతాయుతంగా మెరుగైన సేవలు అందించాలని టిటిడి జేఈవో ఎం.గౌతమి సూచించారు. శ్వేతా భవనంలో డిప్యూటేషన్‌పై రానున్న సిబ్బంది కి జరిగిన శిక్షణలో టిటిడి జేఈవో, తిరుపతి జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. జేఈవో మాట్లాడుతూ క్యూలైన్లలో కి వచ్చిన భక్తులకు సంయమనం పాటించి టోకెన్లు జారీ చేయాలన్నారు. భక్తుల పట్ల



క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. టోకెన్లు జారీకి కావాల్సిన మౌలిక సదుపాయాలైన కంప్యూటర్లు , ప్రింటర్లు, కెమెరాలు, ఆధార్ కార్డు గుర్తించేలా తదితర ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యం మేరకు క్యూలైన్లు, బారికేడ్లు, మంచినీరు, మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడుతో కలిసి ఆమె తిరుపతిలోని టోకెన్లు జారీ కేంద్రాల్లోని కౌంటర్లను మంగళవారం తనిఖీ చేశారు. తిరుపతి ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ, తిరుపతి, తిరుమలలో ఉన్న సెంటర్లలోని కౌంటర్స్‌లలో కావాల్సిన ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా సరైన పద్దతిలో హెూల్డింగ్ పాయింట్స్, క్యూలైన్స్ లను టిటిడి ఏర్పాటు చేసిందన్నారు. భక్తులు తొందరపాటుకు గురికాకుండా క్యూలైన్లోకి వచ్చి టికెట్లు తీసుకొని చాలా సునాయా సంగా సురక్షితంగా వెళ్లాలని కోరారు. భద్రతా చర్యలో భాగంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోణ, ఇందిరా మైదానం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ తనిఖీల్లో టిటిడికి చెందిన పలు శాఖల అధికారులు, తిరుపతి పోలీసు అధికారులు ఉన్నారు.



# హత్యాయత్నం కేసులో ఆరుగురు ముద్దాయిలు అరెస్టు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఈ నెల 6వ తేదీన మధ్యాహ్నం జయశ్యామ్ థియేటర్ రోడ్ భారతి వైన్ షాప్ ముందు సాయికుమార్‌పై హత్యా యత్నం జరిగిన ఘటనపై తిరుపతి ఈస్ట్ పోలీసు వారు తెలిపిన వివరాలు ప్రకారం మొదటి ముద్దాయిగా వున్న ధనవేలు అలియాస్ గణేష్ అలియాస్ గని చిన్నప్పుడే తల్లి తండ్రులు చనిపోగా జులాయిగా తిరుగుతూ గడచిన 10 సంలుగా తిరుమల కొండపై యాత్రికులకు దారాలు అమ్ముకొంటూ తన లాగా దారాలు అమ్మే కృష్ణ. శ్రీనివాసులు అలియాస్ శ్రీను, రేపరోల్ల.చందు, మహాప్రభు, తమిళ అరసన్ ఏ కుట్టి, దేరంగుల శివలు పరిచయం కాగా అందరూ కలిసి వ్యాపారం లేని సమయములలో గుడి, నాలుగు మాడా వీధులలో యాత్రికులు వదిలిపెట్టిన చెప్పులను దొంగలించి తిరుపతి లో అమ్ముకొని వచ్చిన డబ్బు తో తాగి చెడు తిరుగుళ్లు తిరిగేవారు.



ఈ క్రమం లో గత మూడు సంవత్సరాలు ముందు తిరుపతి బండ్ల వీధి కి చెందిన సాయి కుమార్ 7వ మైలు వద్ద బొరుగులు గంప పెట్టుకొని వ్యాపారం చేయు సమయం లో ధనవేలు కు పరిచయం కాగా అతనితో కూడా అప్పుడప్పుడు మద్యం సేవించేవాడు. సాయి కుమార్ కొంత కాలానికి తిరుపతి చేరి ఆటో డ్రైవర్ గా స్థిరపడినాడు. అయినప్పటికి ధనవేలు తిరుపతి వచ్చి నప్పుడు సాయికుమార్ ను కలిసి ఇద్దరు మద్యం సేవించేవారు. కొండ మీధ ధనవేలు కు కొత్త స్నేహితులు పరిచయమయ్యినందున సాయి కుమార్ ను ధనవేలు నిర్లక్షం చేస్తున్నాడని అడిగినప్పుడు మద్యం తీసివ్వటం లేదని, ధన వేలు కనబడినప్పుడు సాయి కుమార్ చెయ్యిచేసుకొనే వాడని, సాయి కుమార్ వలన నాకు ఎప్పటికైనా ప్రాణహాని వున్నదని వాడిని ఎలాగైనా మద్యం తాగటానికి పిలిపించి లేపేయాలని దనవేలు తన స్నేహితులైన తన లాగా దారాలు అమ్మే కృష్ణ. శ్రీనివాసులు అలియాస్ శ్రీను, రేపరోల్ల.చందు, .మహాప్రభు, .తమిళ అరసన్ ఏ కుట్టి, దేరంగుల.శివ ల వద్ద మొర పెట్టుకోగ వారు ధనవేలు ను భయపడవొద్దని, అలాగే చేద్దామని ఈ నెల 6 తేదీ ఉదయం అంధరు కలుసుకొని తిరుమల నుండి బయలు దేరి తిరుపతి చేరుకున్నారు ఫుల్ గా మద్యం సేవించి తిరిగి జయశ్యామ్ రోడ్ లోని భారతి వైన్ షాప్ వద్ద మద్యం సేవించి వారు ముందే వేసుకొన్న ఫదకం ప్రకారం సాయి కుమార్‌కు ఫోన్ చేసి భారతి వైన్ షాప్ వద్దకు పిలిపించుకొని అంధరు కలిసి బీర్ బాటిల్ లతో సాయికుమార్ తల పై, ముఖం పై మరియు ఛాతీ పై దాడి చుట్టుపక్కల వారు అడ్డుకోగా అక్కడ నుండి పారిపోయినారు. త్రీవ్ర గాయాలతో వున్న సాయి కుమారు ను సంకల్ప హాస్పిటల్ లో చికిశ్చ కొరకు చేర్పించినారు. సాయికుమార్ పరిస్థితి విషమం గా వుంది. ఈ కేసు లో ముద్దాయిల ఆచూకీ పై రాబడిన సమాచారం మేరకు తిరుపతి ఈస్ట్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ రామక్రిష్ణ ఆదేశాను సారం తిరుపతి ఈస్ట్ బాలక్రిష్ణయ్య ముద్దాయిలను తిరుపతి బస్ స్టాండ్ లోపల పల్లెవెలుగు బస్ స్టాండ్ నందు అతన సిబ్బంది సహాయం తో 6 మందిని అరెస్టు చేసి జుడీష్యల్ కస్టడీ కి పంపడమైనదని తిరుపతి ఈస్ట్ పోలీసు తెలిపారు.

# ఆదర్శ నియోజకవర్గంగా కుప్పం

## రూ.92 కోట్లతో కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధి
## కుప్పం సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**కుప్పం, మేజర్‌న్యూస్:** నన్ను గుండెల్లో పెట్టుకుని ఇంతవాణ్ణి చేసిన కుప్పం ప్రజల రుణం తీర్చుకునేందుకే స్వర్ణకుప్పం విజన్ -2029 డాక్యుమెంట్ రూపొందించా. పేదరికనిర్మూలన, పరిశ్రమలు, ఉద్యోగ కల్పన, నైపుణ్య శిక్షణా కేంద్రాలు, అందరికీ విద్య వంటి 10 అంశా లకు విజన్ డాక్యుమెంటులో ప్రాధాన్యత ఇచ్చాం’ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పం రెండోరోజు పర్యటనలో మదర్ డెయిరీ, కడా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడారు.

**కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.92 కోట్లు...** 2047 నాటికి దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పం తయారుకావాలి. మరో మూడు నెలల్లో కుప్పానికి వస్తాను. కడా ఆధ్వర్యంలో కుప్పంలో చేపట్టే అభివృద్ధి పనులను నేను స్వయంగా పర్యవేక్షిస్తాను. కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.92.22 కోట్లు మంజూరు చేశాము. అందులో రూ.22 కోట్లతో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెస్ నిర్మాణం పూర్తి చేస్తాము. గత ఐదేళ్లు ఈ ప్రాంగణాన్ని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారు. రూ.20కోట్లతో కుప్పంలో డ్రైనేజీ వ్యవస్థను





ఏర్పాటుచేస్తాం. రూ.10కోట్లతో కుప్పంలో 10జంక్షన్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన రహదారులను సుందరీకరిస్తాము. విద్యుత్ దీపాల ఏర్పాటుకు రూ.3 కోట్లు మంజూరు చేశాం. రూ.19 కోట్లతో పార్కులను అభివృద్ధి చేయబోతున్నాము. కుప్పం నియజక వర్గంలో గుంతల రోడ్లు కనపడకూడదు. రహదారుల అభివృద్ధి, మరమ్మతుల కోసం రూ.34.27కోట్లు మంజూరు చేశాం. శాంతి పురం పరిధిలో మదర్ డెయిరీకి 41 ఎకరాల 21 సెంట్లు ఇచ్చాము. రూ.105కోట్లతో రాబోతున్న ఈడెయిరీ వల్ల 4వేలమందికి ఉద్యోగా లు వస్తాయి. అలాగే శ్రీజ మహిళా మిల్క్ సంస్థ ఏర్పాటుతో మరో 4 వేల ఉద్యోగాలు రాబోతున్నాయి. కుప్పం పరిధిలో రూ.22కోట్లతో ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశాం. కుప్పం నియోజక వర్గంలో అలీప్‌సంస్థ సహకారంతో మహిళలకు పలు ఉత్పత్తుల తయారీలో శిక్షణ ఇవ్వడంతో వారి ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తారు.

**టాటా సహకారంతో మెరుగైన వైద్య సేవలు...** కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సమర్థవంతంగా పనిచేస్తున్న కడా అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. కుప్పాన్ని టూరిజం హబ్‌గా మారు స్తా. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందులో భాగంగా గన్నవరం ఎయిర్ పోర్టును కూచిపూడి నృత్యం థీమ్‌తో ఆధునీకరిస్తున్నాము. కుప్పం ప్రజలు కాలుష్యానికి దూరంగా ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాను. ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు రాబోతున్నాయి. కుప్పంలో కార్గో ఎయిర్ పోర్టు రాబోతోంది. ఇక్కడి ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి తీసుకొస్తున్నాము. టాటా సంస్థ సహకారంతో మెరుగైన వైద్య సేవలు అందిస్తాం.’ అని సీఎం చంద్రబాబు అన్నారు.

# తొండమాన్ చక్రవర్తికి వెండి పుష్పాలు బహూకరణ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** తొండమాన్‌పురం వైకుంఠ స్వరూపమైన వెంకటేశ్వర స్వామి టీటీడీ ఆలయంనకు నెల్లూరు సోమశేఖర పురం భక్తులు ఈ వివిఎస్‌గురు ప్రసాద్, సిసుధాకర్ కుటుంబ సభ్యురాలు భాను ప్రసన్న జ్ఞాపకార్థం సుమారుగా రెండు లక్షలు తొంబై వేల రూపాయలు విలువ గల 120 వెండి పుష్పలు 2 కేజీలు 500 గ్రాములు స్వామి సేవకు సమర్పించారు. వారికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ జి. దేవేంద్ర బాబు, సూపరింటెండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ పి. రవికుమార్ రెడ్డి, ఆలయ సెక్యూరిటీ శివ పాల్గొన్నారు.



# విద్యలో సమూల మార్పులకు ప్రభుత్వం శ్రీకారం

## నారా లోకేష్ కటౌట్‌కు పాలాభిషేకం




**గూడూరు, మేజర్‌న్యూస్:** విద్యాశాఖ మంత్రి చొరవతో విద్యాశక్తి తో విద్యార్థుల సామర్థ్యం పెంపుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు టిఎన్ఎస్ఎఫ్ సామాజిక మాధ్యమం కో-ఆర్డినేటర్ అసనాపురం వెంకటేష్ తెలిపారు. మంగళవారం ఉదయం గూడూరు పట్టణం టవర్ క్లాక్ సెంటర్ వద్ద టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారా లోకేష్ కటౌట్ కి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, ఫలితాల మెరుగుదలకు పలు చర్యలు చేపట్టి ఇందు లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం ఎంతో ప్రతిష్టాత్మకమైన నిర్ణయం అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం అమలుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు. వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85.84 కోట్లు మన ఎన్డీఏ ప్రభుత్వం ఖర్చుచేయనుందని అలాగే ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తీర్చిదిద్దేందుకు చేపట్టిన చర్యలు సత్ఫలి తాలనిస్తున్నాయి అని మంత్రి నారా లోకేష్ గారు తెలియజేశారు అని చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎపి మోడల్ స్కూళ్లు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, హైస్కూలు ప్లస్ స్కూళ్లలో విద్యనభసిస్తున్న 2లక్షల మందికి పైగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులను ప్రభుత్వం పంపిణీ చేసింది. బోధనా విధానాన్ని మెరుగుపర్చేందుకు జిల్లా, రీజనల్ స్థాయిలో అకడమిక్ గైడెన్స్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎజిఎంసి)లను ఏర్పాటుచేశారు. ఐఐటి మద్రాసులో శిక్షణ పొందిన నిపుణులైన అధ్యాపకులతో ప్రతిరోజూ సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు జూమ్ మీటింగ్ ద్వారా విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో మెళుకువలు నేర్పుతు క్రమం తప్పకుండా పేరెంట్-టీచర్స్ సమా వేశాలను నిర్వహిస్తూ విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేస్తు రోజువారీగా విద్యార్థుల పనితీరు, హెూం వర్క్, గైర్హాజరు వివరాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని తెలియజేస్తు న్నారు. జాతీయ విద్యావిధానం -2020కి అనుగుణంగా 2025-26 విద్యా సంవత్సరంలో నూతన పాఠ్య ప్రణాళిక అమలుకు రాష్ట్ర-స్థాయి సబ్జెక్ట్ కమిటీ కసరత్తు చేస్తోంది. సైన్స్ సబ్జెక్టులకు ఎన్‌సిఇఆర్‌టి, పోటీ పరీక్షల సిలబస్‌తో సర్దుబాటు చేస్తూ ఇంటర్ 2వ సంవత్సరం సిలబస్ కూడా తగ్గించేలా నూతన పాఠ్యాంశాలు రూపొం దిస్తున్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుదలకు వెనుకబడిన విద్యార్థులకు మెంటార్ షిప్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పూర్తిస్థాయి సంస్కరణల అమలుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు లాల్లు యాదవ్, జీవన్, ధనుష్, జయ, శ్రీను చిల్లకూరు నాయకులు జగదీష్, వినయ్, మురళీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.